News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 04 | సంచిక :354 | ఖమ్మం | మంగళవారం ఫిబ్రవరి 3, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ఢిల్లీకి చేరిన బెంగాల్ 'సర్' పోరాటం

### సీఈసీతో భేటీ నుంచి మమతా బెనర్జీ వాకౌట్



ఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)ను వ్యతిరేకిస్తూ తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీ చేస్తోన్న పోరాటం ఢిల్లీకి చేరింది. సర్ సమస్యలపై మాట్లాడేందుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)

- మిగతా 2లో...

## ఎయిరిండియా డ్రీమ్‌లైనర్‌కు తప్పిన ప్రమాదం

### ఇంధన స్విచ్‌లో లోపాన్ని గుర్తించిన పైలట్

బెంగళూరులో నిలిపివేత

- మిగతా 2లో...










## నేరాలు చేస్తాం.. ప్రశ్నించొద్దంటే ఎలా?

- అక్రమ మార్గాలు ఎంచుకున్నప్పుడు విచారణ తప్పదు
- కేసీఆర్ కుటుంబానికి రూ. వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి?
- 60 ఏళ్లకు రాజకీయ విరమణ చేసిన గొప్ప నాయకుడు రావి నారాయణరెడ్డి
- ప్రజలు తిరస్కరించినా నేటి నేతలకు పదవీ వ్యామోహం పోవట్లేదు
- జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి రావి నారాయణరెడ్డి జాతీయ అవార్డు ప్రదానం

హైదరాబాద్: తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబమే అనుభవించిందని.. వందల ఎకరాల ఫామ్‌హౌస్‌లు, వేల కోట్ల రూపాయల ఆస్తులు వారికి ఎక్కడి నుంచి వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. నేరాలు చేస్తాం.. ప్రశ్నించొద్దంటే ఎలా అని అన్నారు. అక్రమ

- మిగతా 2లో...





## రాహుల్ Vs రాజ్ నాథ్

### లోక్ సభలో మాటల యుద్ధం

#### లద్దాఖ్, డోక్లాంపై ప్రశ్నించిన రాహుల్

- మాజీ ఆర్మీ చీఫ్ బుక్ లోని అంశాలు ప్రస్తావించిన రాహుల్
- పబ్లిష్ కాని బుక్ పేరు ప్రస్తావించొద్దన్న రాజ్ నాథ్
- దేశభద్రతపైనే మాట్లాడుతున్నానన్న విపక్ష నేత
- అభ్యంతరం వ్యక్తం చేసిన అమిత్ షా

- మిగతా 2లో...

దేశ భద్రత అంశాలపై జరిగిన చర్చ కాస్తా లోక్ సభలో రచ్చగా మారింది. లద్దాఖ్, డోక్లాం ప్రతిష్టంభనపై విపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. చైనా సైన్యం భారత సరిహద్దుల్లోకి చొరబడుతోందని ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణే తన పుస్తకంలో రాసిన కొన్ని అంశాలను ప్రస్తావించారు. వీటిని ఓ మ్యాగజైన్ ప్రచురించిందంటూ లోక్సభలో ప్రస్తావించారు. ఆయన వ్యాఖ్యలను కేంద్ర మంత్రులు అమిత్, రాజ్నాథ్ సింగ్ ఖండించారు. రాహుల్ చెబుతున్న పుస్తకం ఇంకా పబ్లిష్ కాలేదని.. ప్రచురితం కాని పుస్తకంలోని అంశాల గురించి ఎలా మాట్లాడతారని రాజ్నాథ్ సింగ్ ప్రశ్నించారు. దీంతో తాను దేశ భద్రత పైనే మాట్లాడుతున్నానంటూ రాహుల్ కౌంటర్ ఇచ్చారు. ఇదే సమయంలో



## షేక్ హసీనాకు 10 ఏళ్ల జైలుశిక్ష

### ప్లాట్ల కేటాయింపు కేసుల్లో కోర్టు తీర్పు

ఢాకా: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా(79)కు ఢాకా స్పెషల్ జడ్జస్ కోర్టు 10 ఏళ్ల జైలు శిక్ష విధించింది. రెండు వేర్వేరు అవినీతి కేసులకు సంబంధించి ఈ తీర్పునిచ్చింది. ఒక్కో కేసుకూ 5 ఏళ్ల చొప్పున శిక్ష అనుభవించాలని స్పష్టం చేసింది. పుర్బాచోల్‌లోని రాజుక్ న్యూ టౌన్

- మిగతా 2లో...



## ఏపీ, తెలంగాణలకు హైస్పీడ్ రైళ్లు గేమ్ ఛేంజర్..

### బెంగళూరుకు 2 గంటల్లో చేరుకోవచ్చు

- తెలంగాణ, ఏపీ, తమిళనాడు మధ్య ఆర్థిక, హెల్త్ టూరిజం అభివృద్ధి చెందుతుందన్న కేంద్రమంత్రి
- బడ్జెట్‌లో తెలంగాణలో రైల్వే పనులకు రూ.5,454 కోట్లు కేటాయింపు
- హైదరాబాద్ నుంచి చెన్నై, పుణే, బెంగళూరుకు మూడు హైస్పీడ్ రైళ్లు రానున్నాయని వెల్లడి

- మిగతా 2లో...



## పిలిస్తే వెళ్తా..

### ఫోన్ ట్యాపింగ్ కేసుపై కవిత కీలక వ్యాఖ్యలు

- ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణపై కవిత కీలక వ్యాఖ్యలు
- విచారణ సుదీర్ఘంగా కొనసాగడంపై విమర్శలు
- త్వరగా పూర్తిచేసి దోషులను శిక్షించాలని డిమాండ్

- మిగతా 2లో...



## భారత్‌పై సుంకాల్ని 18 శాతానికి తగ్గిస్తున్నాం

- మా వస్తువులపై సున్నా సుంకాలకు, రష్యా చమురు నిలిపివేతకు ఆ దేశం అంగీకరించింది
- మోదీ నాకు గొప్ప స్నేహితుడు
- ప్రధానితో ఫోన్ చర్చల అనంతరం ట్రంప్ ప్రకటన
- 25 శాతం అదనపు సుంకాలూ ఉండబోవన్న శ్వేతసౌధం
- ట్రంప్‌నకు 140 కోట్ల మంది తరపున కృతజ్ఞతలు.. సుంకాల తగ్గింపుపై మోదీ
- వాణిజ్య ఒప్పందాన్ని ప్రస్తావించని ప్రధాని

- మిగతా 2లో...



## దలైలామాకు గ్రామీ అవార్డు

### మెడిటేషన్స్‌పై ప్రసంగ ఆల్బమ్‌కు దక్కిన గౌరవం

మండిపడిన చైనా

లాస్ ఏంజెలెస్: ప్రముఖ బౌద్ధ గురువు దలైలామాకు గ్రామీ అవార్డు దక్కింది. 'మెడిటేషన్స్: ద రిఫ్లెక్షన్స్ ఆఫ్ హిస్ హోలీనెస్ ద దలైలామా' పేరుతో ఆయన చేసిన ప్రసంగ ఆల్బమ్‌కు ఈ గౌరవం దక్కింది.

- మిగతా 2లో...

## కేసీఆర్‌పై అక్కసును మరోసారి బయటపెట్టిన సీఎం

### హరీశ్‌రావు విమర్శ

హేట్ స్పీచ్‌పై జస్టిస్ సుదర్శన్‌రెడ్డి హితబోధ చేసిన కొద్ది నిమిషాల్లోనే అదే వేదికపై సీఎం రేవంత్‌రెడ్డి తన మాటల ద్వారా కేసీఆర్‌పై అక్కసును మరోసారి బయటపెట్టారని భారాస శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు

- మిగతా 2లో...



# వాణిజ్య ఒప్పందానికి ఓకే

దిల్లీ: భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి అంగీకరిస్తున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ప్రతీకార సుంకాలనూ 18 శాతానికి తగ్గిస్తున్నామని వెల్లడించారు. అమెరికాపై విధిస్తున్న సుంకాలను సున్నా స్థాయికి చేర్చడానికి, రష్యా నుంచి చమురు దిగుమతులను నిలిపేయడానికి భారత్ అంగీకరించిందని తెలిపారు. ట్రంప్ ప్రకటనతో ఇప్పటిదాకా భారత్ ఉత్పత్తులపై పడుతున్న 50 శాతం(ఇందులో రష్యా నుంచి చమురు కొంటున్నందుకు విధించిన 25 శాతం అదనపు సుంకం ఉంది) సుంకాలు 18 శాతానికి తగ్గుతాయి.

శ్వేతసౌధం కూడా ఈ అదనపు సుంకాల తొలగింపును ధ్రువీకరించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సోమవారం ట్రంప్ ఫోన్ చేశారు. అనంతరం తన సోషల్ మీడియా వేదిక ట్రూత్‌లో ప్రకటన చేశారు. "ప్రధాని మోదీతో మాట్లాడటాన్ని గౌరవంగా భావిస్తున్నా. నాకున్న గొప్ప స్నేహితుల్లో ఆయన ఒకరు. భారత్‌కు ఆయన శక్తిమంతమైన, గౌరవప్రదమైన నాయకుడు. మేం చాలా విషయాలు మాట్లాడుకున్నాం. వాణిజ్యం, రష్యా- ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు, రష్యా చమురు కొనుగోలు నిలిపివేత, అమెరికా, వెనెజువెలా నుంచి భారత్ మరింత చమురు కొనుగోలు వంటి అంశాలపై చర్చించాం. ఇది ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలకగలదని అనుకుంటున్నా. మోదీపై గౌరవంతో ఆయన విజ్ఞప్తిమేరకు వెంటనే వాణిజ్య ఒప్పందానికి అంగీకరిస్తున్నా. అమెరికా ఉత్పత్తులను భారీగా కొనేందుకు భారత ప్రధాని కట్టుబడి ఉన్నారు. 500 బిలియన్ డాలర్లకుపైగా విలువైన ఇంధనం, టెక్నాలజీ, వ్యవసాయ ఉత్పత్తులు, బొగ్గు, ఇతర ఉత్పత్తుల కొనుగోళ్లకు అదనంగా మరిన్ని దిగుమతులకు ఆ దేశం సిద్ధంగా ఉంది. వారితో మాకున్న అద్భుతమైన బంధం మునుపెన్నడూ లేనంత బలంగా ముందుకు సాగనుంది. మోదీ, నేను అన్ని విషయాలను చక్కబెడుతున్నాం' అని ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటనపై మోదీ స్పందించారు. భారత ఉత్పత్తులపై ఇక నుంచీ 18 శాతం అమెరికా సుంకమే అమలు కానుందని ప్రధాని మోదీ వెల్లడించారు. ఇది ఎంతో సంతోషకరమని ఎక్స్‌లో వ్యాఖ్యానించారు. 'అద్భుత ప్రకటన చేసినందుకు 140 కోట్ల మంది భారతీయుల తరపున అధ్యక్షుడు ట్రంప్‌నకు చాలా చాలా ధన్యవాదాలు' అని పేర్కొన్నారు. అయితే ఆయన వాణిజ్య ఒప్పందం గురించి ప్రస్తావించలేదు. 'ప్రపంచంలోని రెండు అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలు, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశాలు కలిసి పని చేస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. ఎన్నో అవకాశాలకు ద్వారాలు తెరుచుకుంటాయి. ప్రపంచ శాంతికి, సుస్థిరతకు, సుసంపన్నతకు ట్రంప్ నాయకత్వం ఎంతో కీలకం. శాంతి కోసం ఆయన చేసే ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతిస్తుంది. రెండు దేశాల భాగస్వామ్యాన్ని అత్యున్నత స్థాయికి చేర్చేందుకు ఆయనతో సన్నిహితంగా కలిసి పని చేసేందుకు ఎదురుచూస్తున్నా' అని మోదీ వివరించారు. మోదీ, ట్రంప్ ఫోన్‌లో మాట్లాడుకున్నారని భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ ఎక్స్‌లో తెలిపారు. విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి ఎస్ జైశంకర్ మూడు రోజుల అమెరికా పర్యటన ప్రారంభమైన నేపథ్యంలో ఈ సంభాషణ ప్రాధాన్యం సంతరించుకుంది.

# నేరాలు చేస్తాం.. ప్రశ్నించొద్దంటే ఎలా?

- మొదటి పేజి తరువాయి

మార్గాలు ఎంచుకున్నప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా విచారణ తప్పదని స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో 'తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్టు' ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి జాతీయ అవార్డు-2025 ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి అవార్డు అందజేశారు. అనంతరం నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు సీఎంను సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 'నేను రాష్ట్రంలో లేకపోయినా ఇక్కడ జరుగుతున్న పరిణామాలను నిశితంగా గమనిస్తూనే ఉంటా. ఈ మధ్య కొంత మంది తామే తెలంగాణ జాతిపిత అని అనుకుంటున్నారు. ఉద్యమకారులమని వారికి వారే రాసుకుంటున్నారు. చేసిన తప్పులకు పోలీసులు నోటీసులు ఇస్తే.. జాతిపితకు నోటీసులు ఇవ్వడం అంటే మొత్తం తెలంగాణ సమాజానికే ఇచ్చినట్లు అంటున్నారు. ఆనాటి జాతిపిత దేనికి ఆదర్శంగా నిలబడ్డారు? ఏదైనా పదవి తీసుకున్నారా? స్వాతంత్ర్యం వచ్చిన ఏడాదిలోపే తుపాకీ తూటాలకు నేలకొరిగారు. ఉద్యమ సమయంలో సర్వం కోల్పోయిన వారు తెలంగాణలో ఎంతో మంది ఉన్నారు. కానీ కేసీఆర్ కుటుంబం వందల ఎకరాల ఫామ్‌హౌస్‌లు, రూ.వేల కోట్లు సంపాదించింది. చేయాల్సిన తప్పులన్నీ చేసిన మీరెలా జాతిపిత అవుతారు..? ప్రజలు తిరస్కరించినప్పుడు అర్థం చేసుకోవాలి. ఆ ఓటమిని ప్రజలపైనే నెట్టడం ఎంత వరకు సబబు. ఉద్యమకారులు అని చెప్పుకొనే వారికి.. అన్ని పార్టీలను ఏకం చేసి రాజకీయ ఐకాస ఏర్పాటు చేసిన ప్రొ.కోదండరాం ఉద్యమకారుడిగా కనిపించడం లేదా..? ఆనాడు కోదండరాంను ఎలా అవమానించారు. ఇంటి తలుపులు బద్దలు కొట్టి అరెస్టు చేశారు. మేం ఆదివారం ఎవరినీ అరెస్టు చేయలేదే..? ఎవరి తలుపులు బద్దలు కొట్టలేదే..? కోదండరాంను పెద్దల సభకు తీసుకురావడం వాళ్లకు ఇష్టం లేదు. అందుకే సుప్రీంకోర్టు వరకు వెళ్లి అడ్డుకున్నారు.

**'సర్'తో ఓటు హక్కు కాలరాసే కుట్ర**

నాణేనికి రెండు వైపులా అన్నట్టు ప్రజాక్షేత్రంలో కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీ పనిచేస్తున్నాయి. కమ్యూనిస్టు సోదరుల పోరాటాలకు అనుగుణంగా పేదల కోసం కాంగ్రెస్ కనీసవేతన, కనీస మద్దతు ధర, ఆదివాసీ అటవీ హక్కుల చట్టాలు చేసింది. ప్రధాని మోదీలాంటి వారు 'వన్ నేషన్ - వన్ ఎలక్షన్' అంటున్నారు. కానీ వన్ పర్సన్ - వన్ పార్టీ విధానాన్ని తీసుకురావాలని ప్రయత్నిస్తున్నారు. పూర్తిగా రాజ్యాంగాన్నే తొలగించాలనే ఆలోచనతో గత లోక్‌సభ ఎన్నికల్లో 400 సీట్లు కావాలని అడిగారు. కానీ ప్రజలు తెలివిగా ఆ పార్టీని నియంత్రించారు. ప్రస్తుతం ఓటు హక్కును కాలరాసే కుట్ర 'ఎస్ఐఆర్'తో జరుగుతోంది. నిరక్షరాస్యుల ఓటు హక్కును కాలరాయాలనుకుంటున్నవారు రేపు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎలా అందిస్తారు. ఇది ముమ్మాటికీ రాజ్యాంగంపై దాడి చేయడమే.

**రావి నారాయణరెడ్డి విగ్రహ ఏర్పాటుపై త్వరలో నిర్ణయం..**

క్రియాశీల రాజకీయాల్లో ఉన్నవారికి రావి నారాయణరెడ్డి ఆలోచనలు స్ఫూర్తినిస్తున్నాయి. అరాచక చర్యలను వ్యతిరేకిస్తూ నిజాంకు ఎదురొడ్డి సాయుధపోరాటం చేశారు. 500 ఎకరాలను పేదలకు పంచి స్ఫూర్తిగా నిలిచారు. వారి విగ్రహ ఏర్పాటుపై త్వరలో నిర్ణయం తీసుకుంటాం. ఆయన సూచించిన మార్గాన్ని అనుసరిస్తూ, స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ ఈ అవార్డును సముచితమైన సమయంలో సముచితమైన వ్యక్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డికి అందించాం. 60 ఏళ్ల వయస్సు వచ్చేనాటికి రాజకీయ విరమణ చేసిన గొప్ప నాయకుడు రావినారాయణరెడ్డి. కానీ నేటి నేతలకు ప్రజలు తిరస్కరించినా పదవీ వ్యామోహం పోవట్లేదు' అని సీఎం విమర్శించారు.

**ఆలోచింపజేసిన 'తెలంగాణ నగ్నసత్యం'..**

జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ "న్యాయమూర్తిగా, ప్రధాన న్యాయమూర్తిగా, సర్వోన్నత న్యాయమూర్తిగా ఉన్న సమయంలో వచ్చిన అవార్డులు ఒక ఎత్తయితే రావి నారాయణరెడ్డి స్మారక అవార్డు పొందడం గొప్పదిగా భావిస్తున్నాను. రావి నారాయణరెడ్డి యుగపురుషుడు, నిత్య చైతన్యస్ఫూర్తి ఉన్న నాయకుడు, విప్లవవీరుడు. నమ్మిన సిద్ధాంతం కోసం ఆస్తిపాస్తులు, జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తి. తెలంగాణ స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం. ఆయన రూపొందించిన డాక్యుమెంటరీ 'తెలంగాణ నగ్నసత్యం'లో అనేక విషయాలు చర్చించారు. ప్రశ్నలు లేవనెత్తారు.. సాయుధ పోరాటం, నాయకత్వంలో ఉన్నవారి బాధ్యతలేమిటి అనే అంశాలను వివరించారు. సాయుధపోరాటం విరమించే సందర్భంలో ఎదురైన అనుభవాలు, అప్పటి నాయకులు తీసుకున్న నిర్ణయాలు ఆలోచింపజేశాయి. ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణ చరిత్ర గురించి చెప్పాల్సి ఉంది. ఇందుకు 'తెలంగాణ నగ్నసత్యం' డాక్యుమెంటరీపై పరిశోధన జరపాలి. ఏ యూనివర్సిటీలో అయినా ఈ అంశాన్ని పొందుపరచాలి. భావప్రకటనా స్వేచ్ఛ అంశంలో చేసిన రాజ్యాంగ సవరణలతో కామ్రేడ్లకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధం ఉంది" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ జాతీయ నేత నారాయణ, రావి ప్రతిభ, రత్నాకర్‌రావు, పల్లా వెంకట్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, అద్దంకి దయాకర్, భువనగిరి ఎమ్మెల్యే అనిల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్టు అధ్యక్షుడు చాడ వెంకట్‌రెడ్డి, కార్యదర్శి కందిమళ్ల ప్రతాప్‌రెడ్డి, సంగీత దర్శకుడు వందేమాతరం శ్రీనివాస్, మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎయిరిండియా డ్రీమ్‌లైనర్‌కు తప్పిన ప్రమాదం

దిల్లీ: ఎయిరిండియా బోయింగ్ 787-8 విమానం ఇంధన నియంత్రణ వ్యవస్థలో లోపం ఉందని పైలట్ గుర్తించడంతో అది బెంగళూరులో దిగిన వెంటనే క్షుణ్నంగా తనిఖీలు చేపట్టారు. ఈ విమానం 200 మందికి పైగా ప్రయాణికులతో లండన్‌లోని హీత్రూ నుంచి సోమవారం ఉదయం బెంగళూరుకు చేరుకుంది. విమానం ఎడమవైపు ఇంజిన్ 'రన్' నుంచి 'కటాఫ్'కు మారిపోయిందని, దానిని లాక్ చేయడం వీలు కావడం లేదని పైలట్ సమాచారం ఇచ్చారు. ప్రాథమిక సమాచారం ఆధారంగా విమానాన్ని నిలిపివేసి, ఆ లోపాన్ని అత్యవసరంగా సరిచేయాల్సిందిగా తయారీదారుల్ని కోరామని ఎయిరిండియా తెలిపింది. ఈ విషయాన్ని పౌరవిమానయాన శాఖకు, డీజీసీయేకు తెలియజేశామని వెల్లడించింది. అన్ని బోయింగ్ 787 విమానాల ఇంధన నియంత్రణ స్విచ్‌లను తనిఖీ చేశామని, అవి బాగానే ఉన్నాయని తెలిపింది. గత ఏడాది జూన్ 12న అహ్మదాబాద్‌లో ఇదే సంస్థకు చెందిన ఇదే రకం విమానం.. టేకాఫ్ సమయంలో ఇంధన సరఫరా ఆగిపోయి కూలిపోవడంతో 260 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. తాజా ఘటనలోనూ విమానం బయల్దేరినచోటే సమస్య తలెత్తినట్లు భారత పైలట్ల సమాఖ్య (ఎఫ్ఐపీ) చెబుతోంది. దానివల్ల విమానం గాలిలో ఉంటుండగా ఇంజిన్ ఆగిపోయే ప్రమాదం సంభవించవచ్చని తెలిపింది.

# దలైలామాకు గ్రామీ అవార్డు

- మొదటి పేజి తరువాయి

90 ఏళ్ల టిబెట్ ఆధ్యాత్మిక గురువు అయిన దలైలామాకు గోల్డెన్ గ్రామోఫోన్ దక్కడం ఇదే తొలిసారి. ఆదివారం రాత్రి లాస్ ఏంజెలెస్‌లోని క్రిప్టోడాట్‌కామ్ ఎరీనాలో జరిగిన కార్యక్రమంలో మొత్తం 90 కేటగిరీలో అవార్డులను ప్రకటించారు. దలైలామాకు అవార్డు దక్కడంతో హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలతోపాటు ఇతర ప్రాంతాల్లో ఆయన అభిమానులు సంబరాలు చేసుకున్నారు. దలైలామా తరఫున గాయకుడు రఫూస్ వెయిన్‌రైట్ అవార్డును స్వీకరించారు. 'ఆడియో బుక్స్, నరేషన్ అండ్ స్టోరీ టెల్లింగ్' కేటగిరీలో ఈ అవార్డు దక్కింది. గాయకులు మ్యాగీ రోజర్స్, ఆంద్రా డేతో కలిసి దలైలామా ఈ ఆల్బమ్ రూపకల్పనలో పాలుపంచుకున్నారు. కబీర్ సెహగల్ నిర్మించిన ఈ ఆల్బమ్‌లో సరోద్ విద్వాంసుడు అంజాద్ అలీ ఖాన్, ఆయన కుమారులు అమాన్ అలీ బంగాష్, అయాన్ అలీ బంగాష్, అమెరికా శాక్సాఫోన్ విద్వాంసుడు టెడ్ నాష్, గాయకుడు, గేయ రచయిత డెబీ నోవా తదితరులు కనిపించారు.

అవార్డును తాను వ్యక్తిగత ఘనతగా భావించడం లేదని, దానిని కృతజ్ఞతతో, మానవత్వంతో స్వీకరిస్తున్నానని, అంతర్జాతీయంగా నిర్వహిస్తున్న బాధ్యతలకు వచ్చిన గుర్తింపుగా భావిస్తున్నామని దలైలామా తెలిపారు.

దలైలామాకు గ్రామీ అవార్డు ఇవ్వడాన్ని చైనా తప్పుబట్టింది. తమ దేశానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఆయనకు అవార్డు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేసింది. మతం పేరుతో ఆయన విభజన కార్యకలాపాలకు పాల్పడుతున్నారని చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ వ్యాఖ్యానించారు. 'ఆయనో రాజకీయ శరణార్థి. మతం పేరుతో చైనాకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు' అని పేర్కొన్నారు.

## ఏపీ, తెలంగాణలకు హైస్పీడ్ రైళ్లు గేమ్ ఛేంజర్..

:హైస్పీడ్ రైళ్లు గంటకు 350 కిలోమీటర్ల వేగంతో పరుగు పెడతాయని, హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల్లో వెళ్లవచ్చని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. హైస్పీడ్ కారిడార్‌తో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు మధ్య ఆర్థిక, హెల్త్ టూరిజం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. బడ్జెట్‌లో తెలంగాణలో రైల్వే పనులకు రూ.5,454 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. ఈ హైస్పీడ్ రైళ్లు ఉభయ తెలుగు రాష్ట్రాలకు (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ) గేమ్ ఛేంజర్‌గా మారతాయని వెల్లడించారు. హైదరాబాద్ నుంచి చెన్నై, పుణే, బెంగళూరుకు 3 హైస్పీడ్ రైళ్లు రానున్నాయని, దీంతో హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల్లో వెళ్లవచ్చని అన్నారు. పుణేకు గంట 55 నిమిషాలు, చెన్నైకి 2 గంటల 55 నిమిషాల్లో చేరుకోవచ్చని అన్నారు.

## రాహుల్ Vs రాజ్ నాథ్ లోక్ సభలో మాటల యుద్ధం

సభలో తీవ్ర ప్రతిష్టంభన నెలకొంది. అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సభను అవమానించేలా రాహుల్ గాంధీ మాట్లా డుతున్నారని అమిత్ షా మండిపడ్డారు. స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ..వార్తాపత్రి కల క్లిప్పింగులు,ప్రచురణ కాని పుస్తకాల కు సంబంధించిన విషయాలను లోక్సభలో ప్రస్తావించకూడదని రూల్ బుక్ నియ మాలను చదివి వినిపించారు. రాష్ట్రపతి ప్ర సంగంపై, ధన్యవాదాలు చెప్పేతీర్మానంపై మాట్లాడాలని రాహుల్కు సూచించారు. మరోవైపు రాహుల్ మాట్లాడుతుండగా

మైక్ కట్ చేశారంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. "1959, 1962లో చైనా చేత దోచబడిన భూభాగాన్ని కాంగ్రెస్ పార్టీ తిరిగి తెచ్చుకోగలదా?" అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ నిబంధనలు ఉల్లంఘించి, స్పీకర్ నిర్దే శించిన తర్వాత కూడా అదే అంశాన్ని మళ్లీ మళ్లీ ఉటంకించారని రిజిజూ ఆరోపించారు.

## షేక్ హసీనాకు 10 ఏళ్ల జైలుశిక్ష

- మొదటి పేజి తరువాయి

ప్రాజెక్టు కింద ప్లాట్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయన్న అభియోగాలతో హసీనాకు, ఆమె మేనల్లుడు రద్వాన్ ముజిబ్ సిద్ధిక్, మేనకోడళ్లు తులిప్ రిజ్వానా సిద్ధిక్, అజ్మినా సిద్ధిక్ సహా మరికొంతమందికి కోర్టు జైలు శిక్ష విధించింది. బ్రిటన్‌లో ప్రస్తుతం లేబర్ పార్టీ ఎంపీగా ఉన్న తులిప్ సిద్ధిక్‌కి కోర్టు 4 ఏళ్ల జైలు శిక్ష విధించగా.. రద్వాన్, అజ్మినాలకు ఏడేళ్ల చొప్పున కఠిన కారాగార శిక్ష విధించింది. వీరందరికీ లక్ష టాకాల చొప్పున జరిమానా కూడా విధించింది. దాన్ని చెల్లించకపోతే మరో 6 నెలల జైలు శిక్ష అనుభవించాలని తీర్పునిచ్చింది.

## కేసీఆర్‌పై అక్కసును మరోసారి బయటపెట్టిన సీఎం

- మొదటి పేజి తరువాయి

విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై 'ఎక్స్' వేదికగా సోమవారం ఆయన స్పందించారు. 'హేట్ స్పీచ్ అంటే ఏమిటో చెప్పడానికి పుస్తకాలు అవసరం లేదు. సీఎం ప్రసంగాలు చాలు. అమెరికా వెళ్లి హార్వర్డ్‌లో చదువుకున్నా రేవంత్‌రెడ్డి మాటతీరు మాత్రం మార్చుకోలేదు. దేశానికి గాంధీ జాతిపిత అయినట్లే తెలంగాణను సాధించిన కేసీఆర్ జాతిపితనే. నాలుగు కోట్ల ప్రజలు ఏకమై స్వరాష్ట్రం కోసం కొట్లాడుతుంటే..ఆంధ్రా పాలకుల పక్కన చేరిన మీకు కేసీఆర్ గురించి, తెలంగాణ ఉద్యమం గురించి ఎలా తెలుస్తుంది? ప్రశ్నిస్తే కేసులు పెడుతున్న మీకు ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడే హక్కుందా?' అని ప్రశ్నించారు. ఫోన్‌ట్యాపింగ్ విచారణ దశలో ఉండగా, కోర్టు తీర్పు రాకముందే 'ఇల్లీగల్' అని సీపీ సజ్జనార్ ఎలా నిర్ణయిస్తారని మరో ప్రకటనలో ప్రశ్నించారు. తీర్పులు చెప్పాల్సింది పోలీసులు కాదని, కోర్టులు మాత్రమే అని ఆయన పేర్కొన్నారు.

## పిలిస్తే వెళ్తా..

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ట్యాపింగ్ వ్యవహారంలో విచారణను తొందరగా ముగించి దోషులకు శిక్ష పడేలా చేయాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సిట్ విచారిస్తున్న విషయం తెలిసిందే

. ఈ కేసులో అధికారులకు సహకరించేందుకు తాను సిద్ధమని చెప్పారు. అధికారులు పిలిస్తే తాను విచారణకు హాజరవుతానని కవిత తెలిపారు. ఈ మేరకు ఈ రోజు ఉదయం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ మొదలై రెండు సంవత్సరాలు గడించిందని గుర్తుచేశారు. విచారణ సుదీర్ఘంగా కొనసాగడంపై విమర్శలు గుప్పించారు. విచారణ ఇంకెప్పుడు ముగుస్తుందని, దోషులను ఎప్పుడు శిక్షిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

సిట్ విచారణలో ఏం జరిగిందనే వివరాలను కేసీఆర్ బయటపెడతారని భావిస్తున్నట్లు ఆమె చెప్పారు. కేసు విచారణనే తప్పుబడుతున్నట్లు కేటీఆర్ మాట్లాడటం సరికాదని కవిత అభిప్రాయపడ్డారు. చట్టాలను గౌరవించాల్సిన బాధ్యత, అధికారులకు సహకరించాల్సిన విధి ప్రతీ పౌరుడిపైనా ఉందని వ్యాఖ్యానించారు. గుంట నక్కలతో కలిసి డ్రామాలాడు తోందంటూ కాంగ్రెస్ పార్టీపై ఆమె మండిపడ్డారు. తన ఫోన్ ను, తన భర్త ఫోన్ ను ట్యాప్ చేశారనే అనుమానిస్తున్నట్లు చెప్పిన కవిత.. సిట్ విచారణకు అధికారులు పిలిస్తే వెళతానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## దిల్లీకి చేరిన బెంగాల్ 'సర్' పోరాటం

- మొదటి పేజి తరువాయి

అపాయింట్‌మెంట్ తీసుకుని దిల్లీ వచ్చిన బెంగాల్ సీఎం, టీఎంసీ అగ్రనేత మమతా బెనర్జీ ఈసీతో, దిల్లీ పోలీసులతో ఘర్షణకు దిగారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌తో సోమవారం సాయంత్రం భేటీ అయిన మమత ఆ సమావేశం నుంచి అర్ధంతరంగా వాకౌట్ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జ్ఞానేశ్‌కుమార్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అహంకారపూరితంగా వ్యవహరించారని, తమ ప్రతినిధులను అవమానించారని ఆరోపించారు. సర్ కసరత్తుతో పలువురు ప్రాణాలు కోల్పోయినా ఈసీ పట్టించుకోవడంలేదని ఆక్షేపించారు. భాజపా దళారిగా ఎన్నికల సంఘం పనిచేస్తోందని ధ్వజమెత్తారు. ఇక ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామన్నారు. మమతా బెనర్జీ ఆరోపణలను సీఈసీ తోసిపుచ్చారు. టీఎంసీ ప్రతినిధులకు సమాధానం చెబుతుండగానే మమత ఆగ్రహంతో భేటీ నుంచి వెళ్లిపోయారని తెలిపారు. అంతకుముందు దిల్లీలోని బంగ భవన్ వద్ద భారీ స్థాయిలో పోలీసుల మోహరింపుపై మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక దశలో వారితో ఘర్షణకూ దిగారు. పశ్చిమ బెంగాల్ నుంచి వచ్చిన 'సర్' బాధితులు దిల్లీలోని బెంగాల్ ప్రభుత్వ భవనాల్లో బస చేశారు. చాణిక్యపురిలోని బంగ భవన్ ప్రాంగణంలో మోహరించిన దిల్లీ పోలీసులతో మమత వాగ్వాదానికి దిగారు.

# సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్, పేదలకు వరం

- అధ్యక్షుడు వడ్ల నవీన్



పిబ్రవరి 02 (సీ కే న్యూస్) చేగుంట/చేగుంట మండలం బి. కొండాపూర్ గ్రామం ముటుకుపల్లి రమాదేవి కి దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చొరవతో వచ్చిన 60000 రూపాయలు సిఎంఆర్ఎఫ్ చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎం శ్రీనివాస్, ఎఎంసి డైరెక్టర్ స్టాలిన్ నర్సింలు, యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, చిన్న శివునూరు ఉపసర్పంచ్ బొల్ల ప్రశాంత్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్,బి.కొండాపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్, మహిపాల్, పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలను పరామర్శించిన బూడిద బిక్షమయ్య గౌడ్ మాజీ ఎమ్మెల్యే






సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షైక్ అజిజ్: గుండాల మండలం వెల్మజాల గ్రామానికి చెందిన దీ=ా నాయకుడు నిమ్మల మాధవ రెడ్డి గారి తల్లి ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని మరియు తుర్కపల్లి మండలం మోతి రామ్ తండా గ్రామానికి చెందిన దీ=ా గ్రామ శాఖ అధ్యక్షుడు బానోతు శ్రీను గారి తండ్రి ఇటీవల మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించారు

# పెరాలసిస్‌తో బాధపడుతున్న వ్యక్తికి మానవతా చేయూత..

- చేతన మీసేవ నిర్వాహకుడు రంజిత్ నాయక్ ఆర్థిక సహాయం..



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 02,భద్రాచలం పట్టణానికి చెందిన రవీందర్ అనే వ్యక్తి పెరాలసిస్ తో బాధపడుతూ ఉపాధి కోల్పోయి కుటుంబ పోషణకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, చేతన మీసేవ నిర్వాహకుడు భుక్యా రంజిత్ నాయక్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేశారు. ఇద్దరు కుమార్తెలకు తండ్రి అయిన రవీందర్ అనారోగ్య కారణంగా పని చేయలేని పరిస్థితిలో ఉండటంతో కుటుంబ అవసరాలు, వైద్య ఖర్చులు భారం అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న భద్రాచలం పట్టణంలోని చేతన మీసేవ నిర్వాహకుడు భుక్యా రంజిత్ నాయక్‌ను రవీందర్ కుటుంబ సభ్యులు ఆశ్రయించగా, ఆయన వెంటనే స్పందించి చికిత్స కోసం నగదు సహాయం అందించారు. అదనంగా కుటుంబ ఆహార అవసరాల కోసం 50 కిలోల బియ్యం, పిల్లల విద్యకు ఆటంకం కలగకుండా నోట్‌బుక్స్ అందజేశారు.

ఈ సందర్భంగా రంజిత్ నాయక్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి వీలైనంత మేర మానవతా కోణంలో సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు చేయూత అందిస్తే వారికి కొత్త ఆశ కలుగుతుందని పేర్కొన్నారు. దాతలు ముందుకు వచ్చి రవీందర్ కు సహాయం చేయగలరని అన్నారు .

# రైతులకు స్థిర ఆదాయానికి సమీకృత వ్యవసాయం ఉత్తమ మార్గం.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 02, రైతులకు స్థిరమైన, నిరంతర ఆదాయం సాధించేందు కు సమీకృత వ్యవసాయ విధానం ఉత్తమ మార్గమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగు గ్రామంలో రైతు పడిగా ప్రశాంత్ ఏర్పాటు చేసిన సమీకృత వ్యవసాయ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అమలు చేస్తున్న సమీకృత, ఆధునిక వ్యవసాయ పద్ధతులను ఆయన పరిశీలించారు.

ఈ సమీకృత వ్యవసాయ కేంద్రంలో ఆకుకూరలు, మునగతో పాటు వివిధ రకాల పండ్ల మొక్కలను పూర్తిగా డ్రిప్ ఇరిగేషన్ విధానంలో సాగు చేస్తున్న తీరును కలెక్టర్ ప్రశంసించారు. నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ అధిక దిగుబడులు సాధిస్తున్నందుకు రైతు పడిగా ప్రశాంత్‌ను అభినందించారు. అలాగే యూనిట్‌లో కొనసాగుతున్న కొర్రమీను చేపల పెంపకం, మేకల పెంపకం, బ్యాక్‌యార్డ్ మదర్ యూనిట్, డక్స్ యూనిట్‌ల ను కూడా పరిశీలించి, వాటి నిర్వహణపై రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ తరహా సమీకృత వ్యవసాయ యూనిట్లు జిల్లాలోని ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తాయని కలెక్టర్ అన్నారు.

అనంతరం మైలవరం గ్రామంలో రైతు మాడె కృష్ణవేణి ఏర్పాటు చేసిన కౌజు పిట్టల యూనిట్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ యూనిట్‌ను కేవలం రూ.25,000/- తక్కువ పెట్టుబడితో షెడ్ నిర్మాణం, ఫెన్సింగ్, కౌజు పిల్లలు, ఫీడ్ మరియు అవసరమైన పరికరాలతో ఏర్పాటు చేసిన విధానాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. తక్కువ పెట్టుబడితో గ్రామీణ మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ యూనిట్లను జిల్లాలో విస్తృతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని , జిల్లాలో ఈ విధంగా 500 కౌజు పిట్టల యూనిట్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అలాగే మైలవరశీ గ్రామానికి చెందిన యువ రైతు కుంజా సందీప్ అమలు చేస్తున్న ప్రకృతి సేంద్రియ వ్యవసాయ విధానాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. అనేక రకాల సమీకృత పంటల సాగుతో పాటు జీవామృతం, పంచగవ్య వంటి సేంద్రియ ఎరువుల తయారీ యూనిట్లను పరిశీలించి, సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల సారవంతత పెరిగి, సాగు ఖర్చులు తగ్గడంతో పాటు రైతులకు దీర్ఘకాలిక లాభాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా యువ రైతు కుంజా సందీప్‌ను కలెక్టర్ అభినందిస్తూ, సేంద్రియ సాగును మరింత విస్తృతంగా చేపట్టాలని పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ గ్రామంలోని యువ రైతులకు సమీకృత వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు సుజాతనగర్‌లోని రవి హైబ్రిడ్ సీడ్స్ కేంద్రాన్ని సందర్శించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, సమీకృత వ్యవసాయ విధానం రైతులకు స్థిరమైన, నిరంతర ఆదాయాన్ని అందించే ఉత్తమ మార్గమని తెలిపారు. ఒకే వ్యవసాయ క్షేత్రంలో పంటల సాగుతో పాటు పశుపోషణ, పక్షుల పెంపకం, చేపల పెంపకం వంటి అనుబంధ కార్యకలాపాలను సమన్వయంతో చేపట్టడం వల్ల సాగులోని ప్రమాదాలు తగ్గి లాభాలు పెరుగుతాయని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక సాగునీటి పద్ధతుల వినియోగంతో నీటి వృథా తగ్గి దిగుబడులు మెరుగుపడతాయని అన్నారు. తక్కువ పెట్టుబడితో కౌజు పిట్టల యూనిట్లు, బ్యాక్‌యార్డ్ యూనిట్లు, సేంద్రియ వ్యవసాయం వంటి కార్యక్రమాలు గ్రామీణ యువత, మహిళలకు మంచి ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని తెలిపారు. జిల్లాలో ఈ తరహా మోడల్ యూనిట్లను విస్తృతంగా ఏర్పాటు చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకయ్య,సంబంధిత శాఖల అధికారులు, స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండి చేయి.

- రాష్ట్రాల హక్కులను లాక్కునే చర్యలు బడ్జెట్లో పెట్టిన బిజెపి.
- కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ కోసం బాటలు వేస్తున్న బిజెపి.
- భద్రాచలం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది.
- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 02,2026-27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయించిన నిధులు తీవ్ర నిరాశ కలిగిస్తున్నాయి. అని జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ అన్నారు.

దేశ భవిష్యత్తును నిర్మించే విద్యారంగాన్ని ప్రాధాన్యంగా చూడాల్సిన సమయంలో, కేంద్ర ప్రభుత్వం విద్యను పూర్తిగా పక్కన పెట్టింది. ఈ బడ్జెట్‌లో మొత్తం విద్యారంగానికి కేటాయించిన మొత్తం రూ.1,39,289 కోట్లు మాత్రమే, ఇది మొత్తం కేంద్ర బడ్జెట్‌లో సుమారు 2.6 శాతం మాత్రమే. జీడీపీలో విద్యకు 6 శాతం ఖర్చు చేయాలనే లక్ష్యానికి ఇది చాలా దూరంగా ఉంది.

పాఠశాల విద్యకు కేటాయింపు - మూసివేతల మధ్య నిధుల కోత:

కేంద్ర ప్రభుత్వం పాఠశాల విద్యకు కేటాయించిన మొత్తం రూ.83,562 కోట్లు మాత్రమే. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, మౌలిక సదుపాయాల లేమి కొనసాగుతున్నప్పటికీ, నిధుల పెంపు జరగలేదు. మరోవైపు దేశవ్యాప్తంగా వేలాది ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే విధానం అమలవుతుండటం అత్యంత ఆందోళనకరం. గ్రామీణ ప్రాంతాలు, పేద కుటుంబాల పిల్లలకు దగ్గరలోని పాఠశాలలు లేకుండా చేస్తున్న ఈ విధానం విద్యను హక్కు నుండి దూరం చేసే ప్రయత్నంగా మారుతోంది. ఈ బడ్జెట్‌లో పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచకపోవటం వలన ఇంకా వెనుక బడే అవకాశం ఉంది.

ఉన్నత విద్యకు కేటాయింపు - విశ్వవిద్యాలయాల బలహీనత: ఉన్నత విద్య కోసం కేటాయించిన మొత్తం రూ. 55,727 కోట్లు మాత్రమే. విశ్వవిద్యాలయాలు, డిగ్రీ కళాశాలలు, పరిశోధనా సంస్థల అభివృద్ధికి ఇది పూర్తిగా సరిపోదు. ఫీజుల పెంపు, స్కాలర్‌షిప్‌ల తగ్గింపు వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్న పరిస్థితి ఏర్పడుతోంది. తద్వారా నూతనంగా ఏర్పాటు చేసస్తామన్న యూనివర్సిటీల ఏర్పాటు ఈ నిధులు సరిపోవు.

సాంకేతిక విద్యకు కేటాయింపు - ఉపాధి అవకాశాలకు విరుద్ధం

ఇంజినీరింగ్, పాలిటెక్నిక్, ఐటీఐలు, ఐఐటీలు, ఎనఐటీలకు సంబంధించిన సాంకేతిక విద్యా రంగానికి కేటాయింపులు సుమారు రూ.23,000 కోట్లకు పరిమితమయ్యాయి. నిరుద్యోగ సమస్య పెరుగుతున్న సమయంలో యువతకు నైపుణ్యాలు కల్పించాల్సిన బాధ్యతను ప్రభుత్వం విస్మరిస్తోంది.

మహిళా విద్యను పెంచటానికి నూతనంగా జిల్లాకు ఒక బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు కానీ దానికి అనుగుణంగా నిధులు కేటాయింపులు చేయలేదు.

నూతన విద్యా విధానం (ఎనఈపి-2020) అమలు చేస్తామని చెప్పే కేంద్ర ప్రభుత్వం, దానికి అవసరమైన ఆర్థిక వనరులు కేటాయించకపోవడం ద్వంద్వ వైఖరికి నిదర్శనం. ఒకవైపు విద్యాభివృద్ధి అంటూనే, మరోవైపు పాఠశాలల మూసివేత, నిధుల కోత ద్వారా ప్రభుత్వ విద్యను బలహీనపరుస్తోంది.

కేంద్ర ప్రభుత్వం వెంటనే విద్యారంగానికి కేటాయింపులను పెంచి, ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం నిలిపివేసి, విశ్వవిద్యాలయాలు, సాంకేతిక విద్యా సంస్థలను బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. దేశ అభివృద్ధికి మూలాధారం విద్యనే అన్న సత్యాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించాలి. ఈ కార్యక్రమంలో పడగ ఇందు, తుర్రం రాణి, కోసం సుమలత, మడకం రమ, బన్నీ సురేష్, కుమార్, నరేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థినీ విద్యార్థులు ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్..



ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్....

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 02,2025-26 విద్యా సంవత్సరమునకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని అన్నీ ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలలలో 05 వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్య నభ్యసిస్తున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులు ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు

ఝఝ్.వశ్రీఖఅస్త్రుఋఖవజూఖం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ అనే వెబ్- సైటు ద్వారా ఆన్లైన్ చేసుకోవలెనని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

"న్యూ-స్కీమ్ డేస్-స్కాలర్స్" ద్వారా 5 నుండి 8 తరగతుల వరకు చదువుతున్న బాలురకు తీబ". 1,000/- మరియు బాలికలకు రూ 1,500/- సంవత్సరమునకు మంజూరీ అవుననీ, మరియు "రాజీవ్ విద్యా దీవెన స్కిమ్" ద్వారా 9, 10 తరగతులు చదువుతున్న డేస్- స్కాలర్స్ కు రూ. 2,250/- మరియు హాస్టలర్స్ కు రూ 4,500/- సంవత్సరమునకు మంజూరీ అవునని, కావున విద్యార్థులు కుల, ఆదాయ ధ్రువ పత్రములు మరియు బ్యాంక్ పాస్ పుస్తకము లతో పైన తెలిపిన వెబ్ సైటు ద్వారా ఈ స్కీమ్ నందు తేదీ: 31 మార్చి 2026 చివరి గడువు లోపు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవలెననీ ఆయన కోరారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన, సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్





పిబ్రవరి 02 (సీ కే న్యూస్) చేగుంట /చేగుంట పట్టణ కేంద్రంలో పేద కుటుంబానికి చెందిన పేద విబూది పెంటయ్య మరణించిన విషయం తెలుసుకున్న చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, 5000/- ఆర్థిక సహాయం అందజేశారు, ఈ కార్యక్రమంలో తలారి లింగం, రామాంజులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులుదంతూరి అంజమ్మకు ఘన నివాళి.

దశదినకర్మకు హాజరైన బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులుఏలే చంద్రశేఖర్.



సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 2. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ దాసిరెడ్డిగూడెం గ్రామంలో.

రామన్నపేట సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య తల్లి కీర్తిశేషులు దంతూరి అంజమ్మ దశదినకర్మకు బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా నాయకులు బంధారపు లింగస్వామి బచ్చ శ్రీనివాస్ రమేష్ దంతూరి అంజమ్మ కుమారులు దంతూరి సత్తయ్య దంతూరి రాములు దంతూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

- సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూరుతుందనే భరోసా కల్పించాలి.
- పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 02,**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ను సోమవారం ఆకస్మికంగా సందర్శించడం జరిగింది.ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. 5 ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి, పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.వర్టికల్స్ వారీగా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రమాద నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం అక్కడ విధులలో ఉన్న సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ సతీష్,ఎస్సై శ్రీనివాస్,టీజీఎస్పీ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ,



**పిబ్రవరి 02 (సీ కే న్యూస్) చేగుంట/**చేగుంట మండలం అన్నంతసాగర్ గ్రామం మెండే సుజిత్ కుమార్ కి దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చొరవతో వచ్చిన 60000 రూపాయలు సీఎం రిలీఫ్ చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎం. శ్రీనివాస్, మండల్ జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, ఎఎంసి డైరెక్టర్ స్టాలిన్ నర్సింలు, ఎండి మోజమిల్, బాల్ రెడ్డి, పాల్గొన్నారు,

# బీజేపీ 8మంది ఎంపీలు రాజీనామా చేయాలి

- కేంద్రబడ్జెట్లో ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం
- గద్దల రమేష్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 02,**కేంద్ర ప్రభుత్వం ఆదివారం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దల రమేష్ విమర్శించారు, అత్యంత వెనకబడిన ఈవర్గాలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం సామాజిక న్యాయస్ఫూర్తిని దెబ్బతీయటమేనని వ్యాకనించారు, కేంద్రం బడ్జెట్ పై అయినా సోమవారం ప్రతిస్పందించారు బడ్జెట్ మొత్తాన్ని పరిశీలిస్తే దళితులకు, ఆదివాసులకు వెనకబడిన వర్గాల అభ్యున్నత పై కేంద్ర ప్రభుత్వంనికి కనీస చిత్తశుద్ధి కూడా లేదన్న విషయం స్పష్టంగా తెలుస్తుందని మండిపడ్డారు, తెలంగాణ రాష్ట్రంలో
బిజెపి పార్టీకి 08 మంది ఎంపీలు ఉండి కూడా రాష్ట్రానికి నిధులు తీసుకురావటంలో విఫ్లమయ్యారని అన్నారు తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పి 8 ఎంపీలు రాజీనామా చేయాలని గద్దల రమేష్ డిమాండ్ చేశారు

# దేశ వ్యాపిత సమ్మెను జయప్రదం చేయండి..



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని:- ఈ నెల ఫిబ్రవరి 12 న జరిగే జాతీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా జరిగే దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అమర్లపూడి అప్పారావు (టియుసిఐ) మండల అధ్యక్షులు మోచర్ల.సూర్యప్రకాష్ పిలుపునిచ్చారు....
కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా విభజించింది.ఈ నాలుగు లేబర్ కోడలు ఏప్రిల్ ఒకటి నుండి అమలు కాబోతున్నాయి.నాలుగు లేబర్ కోడ్ల వల్ల కార్మికులకు నష్టదాయకంగా ఉన్నాయని, వెంటనే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని,ఫిబ్రవరి 12 న జరిగే దేశవ్యాప్త సమ్మెకు సంఘటిత,అసంఘటిత రంగ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి భహాటమ్.ఫణిరాజు, యూనియన్ మండల సీనియర్ నాయకులు తుళ్ళూరి వెంకటేశ్వర్లు,దేశబోయిన కొండలు,కొప్పుల నాగేశ్వరరావు, మాతంగి రాము,గోపి, చెరుకుపల్లి కొండలు,మడుపల్లి నాగేశ్వరరావు లతో పాటు వివిధ గ్రామ పంచాయతీల కార్మికులు పాల్గొన్నారు...

# ఒంటరి మహిళలకు నిత్యావసర సరుకుల పంపిణీ...



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం అనంతసాగర్ గ్రామంలో అనంతసాగర్ యంగ్ వారియర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేర్పుల సుశీల గారి 9వ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించారు. సుశీల కుమారుడు వేర్పుల బాబు కుటుంబ ఆర్థిక సహాయంతో గ్రామంలోని అర్హులైన ఒంటరి మహిళలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు, కన్నెగంటి వీరయ్య, నారపోగు వీరభద్రం, గడ్డం శ్రావణ్, వేర్పుల చిన్న రవి, వేర్పుల పెద్ద రవి,వేర్పుల సైదులు, సూరిపల్లి సైదులు గ్రామ సర్పంచ్ జడ ప్రమీల మరియు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సేవా కార్యక్రమం పట్ల గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కుష్టు నివారణ అవగాహన కార్యక్రమం..



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**నాగులవంచ : మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కుష్టు నివారణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఏ. ప్రసాద్, చింతకాని హెల్త్ సూపర్వైజర్ కృష్ణారావు ప్రధాన అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ చర్మంపై ఎర్రని మచ్చలు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకూడదని, స్పర్శ లేకపోవడం కుష్టు వ్యాధి లక్షణమని తెలిపారు. ముందస్తుగా గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని, బాధితులను అవహేళన చేయకుండా సమాజంలో చేర్చుకోవాలని సూచించారు.
హెల్త్ అసిస్టెంట్ సుజాత విద్యార్థులకు కుష్టు వ్యాధి నివారణ చర్యలపై వివరించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి. మల్లయ్య ఆధ్వర్యంలో వాలంటీర్లు కుష్టు నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో అధ్యాపకులు అయుబ్, కృష్ణార్జునరావు, రాంబాబు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, వీరాంజనేయులు, ఐలేశ్వర్, ఉష, పద్మావతి, సాయి చరణ్, సూరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ టౌన్ లెవెల్ చెస్ టోర్నమెంట్ 2026

- ఫిబ్రవరి 8 నా ఇండియన్ హైట్స్ పాఠశాల ప్రాంగణంలో నిర్వహణ
- బాలబాలికల ప్రతిభకు .... షాద్‌నగర్ టౌన్ లెవెల్ చెస్ టోర్నమెంట్ వేదిక.




**సి కే న్యూస్ షాద్ నగర్:ఫిబ్రవరి 2:**షాద్‌నగర్ పట్టణంలో ఈ నెల ఫిబ్రవరి 8వ తేదీన ఇండియన్ హైట్స్ పాఠశాలలో టౌన్ లెవెల్ చెస్ టోర్నమెంట్ 2026 పాఠశాల ప్రిన్సిపల్ విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.
ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విశ్వేశ్వర్ మాట్లాడుతూ... చదరంగం క్రీడపై ఆసక్తి ఉన్న చిన్నారులు, యువ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను వెలుగులోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ టోర్నమెంట్‌లో అండర్ 08, 10, 12, 14, 16 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయగా, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల చెస్ క్రీడాకారులు ముందస్తుగా తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని సూచించారు. అదే విధంగా చివరి తేదీ ఫిబ్రవరి 6 వరకే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. మరిన్ని వివరాలు మరియు రిజిస్ట్రేషన్ కోసం 9133344664, 9346843126 నంబర్‌ను సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు. ఈ పోటీలు విద్యార్థుల్లో మేధస్సు వికాసానికి, క్రమశిక్షణకు, నిర్ణయాత్మక శక్తి పెంపొందించడానికి ఎంతో దోహదపడతాయని, షాద్‌నగర్‌లో చెస్ క్రీడకు కొత్త ఉత్సాహం తీసుకొస్తాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రజా కంటక కేంద్ర బడ్జెట్ ను సవరించాలి



**సి కే న్యూస్** వ్యవసాయ పారిశ్రామిక రంగాలకు బడ్జెట్ పెంచాలి
ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్
వరంగల్ చౌరస్తాలో కేంద్ర బడ్జెట్ ప్రతుల దగ్ధం-నిరసన
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ ప్రయోజనాలను కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టే విధంగా ఉందని తక్షణమే బడ్జెట్ ను సవరించి దేశీయ వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి గ్రామీణ మౌలిక సదుపాయాలకు ఉపాధికి నిధులను పెంచాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు.
ఈరోజు ఎంసిపిఐ(యు) నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ వరంగల్ చౌరస్తాలో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా ఎంసిపిఐ(యు) నగర కార్యదర్శి మాలోత్ సాగర్ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ వికసిత్ భారత్ పేరుతో ప్రచార ఆర్భాటం చేస్తూ లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ప్రవేశపెట్టామని గొప్పలు చెప్పుకుంటున్న మోడీ ప్రభుత్వం ఆచరణలో సంస్కరణల వేగవంతం పేరుతో ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ రంగాలను సంపదను ఆస్తులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కుట్ర పన్నిందని ఈ క్రమంలో పట్టణీకరణ పేరుతో వివిధ రకాల సేవలను రద్దుచేసి కమర్షియల్ గా మార్చి వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్పత్తి రంగాలైన రైతుల వ్యవసాయాన్ని దేశీయ పరిశ్రమలను దివాలా తీయించే విధంగా విధానాలను రూపొందించి కార్పొరేట్ వ్యవసాయాన్ని విదేశీ పెట్టుబడుదారులను ప్రోత్సహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అందులో భాగంగానే బడ్జెట్ కేటాయింపులు జరిగాయని అన్నారు. గ్రామీణ ఉపాధికి మౌలిక సదుపాయాలకు తగిన విధమైన కేటాయింపులు జరపకపోవడం సిగ్గుచేటు అన్నారు. బడ్జెట్లో దేశ ప్రయోజనాలకు అభివృద్ధికి అనుగుణంగా సమతుల్యత పాటించి కేటాయింపులు జరపాలని ప్రాధాన్యత రంగాలకు కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర ప్రతాప్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి ఏరియా కార్యదర్శులు ఐతం నాగేష్ మహమ్మద్ మెహబూబ్ పాషా పరిమళ గోవర్ధన్ రాజు నగర నాయకులు మాలి ప్రభాకర్ అప్పనపురి నర్సయ్య నలివెల రవి జిల్లా కమిటీ సభ్యులు మహమ్మద్ ఇస్మాయిల్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ చైన్మెన్ సర్వే మజ్దూర్ పోస్టుల భర్తీ నిమిత్తం వ్రాత పరీక్ష ప్రాక్టికల్ పరీక్ష...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 02,**
కొత్తగూడెం ఏరియాలో ఖాళీగా ఉన్న 04 అసిస్టెంట్ చైన్మెన్ పోస్టుల ఇంటర్నల్ భర్తీ కోసం సర్వే మద్దూర్ గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల నుండి దరఖాస్తులను ఆహ్వానించగా (10) పదిమంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవడం అయినది అందులో తొమ్మిది (09) మంది ఈరోజు నిర్వహిస్తున్న ప్రాక్టికల్ టెస్ట్ కు హాజరైనారు.10 సర్వే మజ్దూర్ పోస్టుల ఇంటర్నల్ భర్తీ కోసం జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల నుండి దరఖాస్తులను ఆహ్వానించగా 96 మంది దరఖాస్తులు చేసుకున్నారు వారిలో సోమవారం 82 మంది వ్రాత పరీక్షకు హాజరుకావడమైనది.ఈ పరీక్ష నిర్వహణ కార్యక్రమం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఆదేశానుసారం ఇన్చార్జి ఎస్ఓటు జిఎం ఎం. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఎజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు ఆధ్వర్యంలో ఏరియా సర్వే ఆఫీసర్ డి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన, జివిటిసి మేనేజర్ జి లక్ష్మణ్ సహకారంతో జివిటిసి, రుద్రంపూర్ నందు నిర్వహించుకోవడమైనది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంచార్జ్ ఎస్ ఓ టు జి ఎం వెంకటేశ్వర్లు హాజరై ఈ వ్రాత పరీక్ష ఏర్పాటు చేసిన ఏ, బి సి సెట్ల వారీగా ఉన్న ఎగ్జామ్ పేపర్ ను ఎగ్జామ్ రాయడానికి వచ్చిన ఉద్యోగుల సమక్షంలో ఓపెన్ చేసి వారికి ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సర్వే మజ్దూర్ పోస్టుల భర్తీ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని ఉద్యోగులు ఎటువంటి ప్రలాభాలకు పోకుండా వారికిచ్చిన ఎగ్జామ్ పేపర్ ను కాపీ కొట్టకుండా రాయాలని అన్నారు. అలాగే ప్రాక్టికల్ టెస్ట్ రాయడానికి వచ్చిన సర్వే మజ్దూర్ ఉద్యోగులకు కూడా అసిస్టెంట్ చైర్మన్ పోస్టుకు సర్వే మజ్దూర్ గా విధులు సక్రమంగా నిర్వహిస్తూ, సర్వే కొలతలపై తగిన ప్రావీణ్యం, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పరీక్ష పూర్తి పారదర్శకంగా నిర్వహించినందుకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఈ పరీక్ష నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఓటు జిఎం ఎం. వెంకటేశ్వర్లు తో పాటు ఎజిఎం (పర్సనల్) జీవి.మోహన్ రావు,ఏరియా సర్వే ఆఫీసర్ డి. వెంకటేశ్వర్లు,డివైపిఎం జి. హరీష్,జి.వి.టి.సి మేనేజర్ జి.లక్ష్మణ్,జి.వి.టి.సి కార్యాలయ అధికారి కే. చంద్రశేఖర్, సర్వే విభాగం అధికారులు సుబ్రహ్మణ్యం, ఓం ప్రకాష్ పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది,జివిటిసి కార్యాలయ సిబ్బంది,రాత పరీక్ష ఉ ప్రాక్టికల్ టెస్ట్ రాయడానికి వచ్చిన ఉద్యోగులు పాల్గొన్నారు.

# పోమాల్ పల్లిలో శ్రీశ్రీశ్రీ లక్ష్మివెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు

- స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**సి కే న్యూస్ షాద్ నగర్:ఫిబ్రవరి 2:** కేశంపేట మండలం పోమాల్ పల్లి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వెంకటేశ్వర స్వామి వారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి, కొండారెడ్డిపల్లి సర్పంచ్ పల్లె ఆనంద్,మాజీ సర్పంచ్ సీనియర్ బీఆర్ఎస్ నాయకులు శేఖర్ పంతులు,తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి,లింగం దాన సర్పంచ్ నాగిళ్ల వెంకటేష్,తూర్పు గడ్డ తండా సర్పంచ్ తుకారాం,లేమామామిడి సర్పంచ్ సులోచన శ్రీనివాస్,మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి,ఆంజనేయులు,మాజీ ఎంపిటిసిలు రాంచందర్,యాదయ్య,ఉపసర్పంచ్ సర్పంచులు బీఆర్ఎస్ నాయకులు రాంరెడ్డి,సుదర్శన్,తాండ్ర నరేందర్ రెడ్డి,మన్మథ రెడ్డి,సాజీద్,నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు....

# నేరేడ గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులు ఇల్లు స్లాబ్ ను ప్రారంభించిన సర్పంచ్ నేతాజీ.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మండల పరిధిలోని నేరడ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ముగ్గురు లబ్ధిదారులు పెరిక సంతోష్ కాటిరాల రమ్య పెరిక కృష్ణవేణి స్లాబ్ వేస్తున్నారు సందర్భంగా గ్రామ సర్పంచి దూసరి నేతాజీ కొబ్బరికాయ కొట్టినా పని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కోట బాలేష్ సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మంకెన నాగేశ్వరావు గోనుగుంట్ల వెంకన్న కోట చిన్నబుచ్చులు పి నాగేష్ కె మహేష్ సురేష్ పెరిక మధు పెరిక వెంకటి మట్టా ప్రసాద్ కోట నాగేష్ పంచాయతీ కార్యదర్శి బి అర్జున్ తదితరులు పాల్గొన్నారు

# ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షుడిగా ఎన్నికైన షేక్ జానీ మియాని సన్మానించిన చింతకాని మండలం తెలుగుదేశం పార్టీ కమిటీ




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షుడిగా ఎన్నికైన షేక్ జానీ మియా ని అభినందించిన చింతకాని మండల తెలుగుదేశం పార్టీ కమిటీ ఈ కార్యక్రమంలో చింతకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు నన్నక రామారావు మల్లెల సత్యనారాయణ బండి ప్రసాద్ మరియు కూచిపూడి సతీష్ కలిసి అభినందించడం జరిగినది ఈ కార్యక్రమం తదితరులు పాల్గొన్నారుద


# రేపల్లెవాడ గ్రామంలో నూతన బోరు మోటర్ ఏర్పాటు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం రేపల్లెవాడ గ్రామంలో గ్రామ ప్రజలకు రాబోయే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలకు నీటి సమస్య ఎదురవకొండ ముందస్తు చర్యలో భాగంగా నూతన బోరు మోటర్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు మడిపల్లి రాంప్రసాద్, గ్రామ పెద్దలు మాసిపోయిన లాలయ్య, బంధం కృష్ణ, వేషాల వెంకటేశ్వర్లు, ఎస్ కే మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి రామారావు, గుమస్తాలు ఎస్కే మామ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం

మందుముల పరమేశ్వర్‌రెడ్డి



**సి.కే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:**సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుములపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి గారు అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈసందర్భంగా రామ్ కుమార్ ?60 వేల రూపాయలు, వేలుసుజాత ?60 వేలుసురేందర్ రావు ?60 వేలు, బండారి బిక్షపతి 60 వేలు,లీనో 60 వేలు మారతమ్మ 26 వేలు,రామగిరి తిరుమల ?28వేలు.చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో రమంతపూర్ డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ రఫిక్, నాచారం డివిజన్ అధ్యక్షుడు బండారి శ్రీకాంత్ గౌడ్, కృష్ణా రెడ్డి గారు, ఈగ అంజయ్య ముదిరాజ్, కొంపల్లి బాలరాజ్,ఆకిటి ఆగం రెడ్డి వల్లపు శ్రీకాంత్ యాదవ్, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అరుణ్ పటేల్, లూకాస్,మహేంద్ర ముదిరాజ్, సాగ శ్రీధర్, నవీన్ యాదవ్, గోవింద్ కుమార్, సుధాకర్, డేవిడ్,బుల్లెట్ అశోక్,మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు

# ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా CK న్యూస్







- అనతికాలంలోనే అంచెలంచెలుగా ఎదిగిన ఏకైక తెలుగు దినపత్రిక
- సి కే న్యూస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీమతి కొండా సురేఖ, సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాఘమయి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.మట్టా దయానంద్

**జనవరి, 2,సి కే న్యూస్ ప్రతినిధి విజయ్**సి కే న్యూస్ తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండ సురేఖ, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టారాగమయి ఆవిష్కరించారు. ఆదివారం సత్తుపల్లి మాధురి ఫంక్షన్ హాల్ లో కల్లూరు, సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో లాంచనంగా ఆవిస్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిత్యం వార్తల సేకరణ లో ముందుంటున్న జఖ న్యూస్ తెలుగు దిన పత్రిక యజమాన్యాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో జఖ న్యూస్ రిపోర్టర్ విజయ్, సీనియర్ జర్నలిస్టులు సీతారాములు, చారి, స్థానిక జర్నలిస్టులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఉప్పల్ శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో మాతృ సమ్మేళనం




- ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:**ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వల గావించారు గుజ్జుల చంద్రకళ గారు అధ్యక్షత వహించారు.కుటుంబ ప్రబోధన మరియుపర్యావరణం సంబంధించి భారతీయ దృష్టి అనే అంశం పై ప్రస్తావించడం జరిగింది.

విశ్వ మాంగళ్య సంస్థ సభ్యులు శ్రీమతి వరుని గారు నారి శక్తి అంశము పై క్లుప్తంగా వివరించారు ముఖ్య అతిథి ఉప్పల్ కార్పొరేటర్ శ్రీ రజిత పరమేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ భారతదేశ మహిళల యొక్క పాత్ర ఆమోఘం అన్ని రంగాల లో ధైర్యం తో ప్రతి అంశము లో ముందుకు దూసుకెళ్తూ ఉన్నారు అని అన్నారు.

శ్రీమతి మంజుల మాతాజీ గారు విశిష్ట మహిళ శ్రీమతి విజయలక్ష్మి గారికి సన్మానము చేయడం జరిగింది.ఈ కార్యక్రమము లో గోనె నీరజ, సరూపమ్మ,ఉమాగారు,మందుముల అంజి రెడ్డి గారు,సల్ల ప్రభాకర్ రెడ్డి,అంకన్న గారి రమాదేవి,మొసంగి ఉమాదేవి ,శ్యామీర్ పేట సుశీలమ్మ పంగ రమ్య ధనమ్మ గార్ల తో మొత్తం 150 మహిళలు పాల్గొన్నారు

# రామారావుకు నివాళులర్పించిన బహుజన సేవాసమితి వ్యవస్థాపకులు బాలకృష్ణ..



**తల్లాడ ఫిబ్రవరి 2 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తల్లాడ మండలంలోని తెలగవరం గ్రామానికి చెందిన ఇలారపు రామారావు ఇటీవల మృతి చెందారు. ఆయన దశదినకర్మ సోమవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బహుజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేసి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జర్నలిస్టులు గొడ్ల బాబురావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, గొడ్ల రాంబాబు ఉన్నారు.

# స్మశాన వాటిక ను పరిశీలించిన గ్రామ సర్పంచ్: తాళ్లూరి స్వప్న




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**జగన్నాధపురం గ్రామంలో ఉన్నటువంటి స్మశాన వాటిక స్త్రీ లు స్థానాలు గదులు గోడలు పగుళ్లు వచ్చి మరియు వాటర్ సదుపాయం కూడా లేవని గ్రామ ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లారు.

సకాలంలో స్పందించిన సర్పంచ్ తాళ్లూరి స్వప్న. వార్డు సభ్యులు తోటకూర హరీష్ అలవాల వెంకటేశ్వర్లు.గ్రామ పెద్దలు వెంటనే వెళ్లి పరిశీలించడం జరిగింది.

# చింతకాని గ్రామంలో చిన్న పిల్లలకు వాలీబాల్ కిట్టు అందించిన వార్డ్ నెంబర్ పోనుగుటి బాబు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని గ్రామంలో చిన్న పిల్లలకు వాలీబాల్ కిట్ అందించిన ఐదో వార్డ్ మెంబర్ పోను గోటి బాబు (జ్రాఫీ). పిల్లలు ప్రతి ఒక్క ఆటలలో చురుకుదనం చూపించాలని సూచించారు.

ఈ యొక్క కార్యక్రమంలో ,పొనుగోటి ప్రసాద్,నారపోగు రామకృష్ణ పొనుగోటి బాబురావు, పొనుగోటి కృష్ణ, చెన్నూరి నాగచారి, మమ్మీళ్లపల్లి ఉదయ్, పొనుగోటి మనోజ్, పొనుగోటి విరభద్రం, పొనుగోటి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# చింతకాని గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారి మాణిక్కమ్మ

ఇల్లు స్లాబ్ ను ప్రారంభించిన సర్పంచ్ కిలారు మనోహర్ బాబు.




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని గ్రామంలో పొనుగోటి మాణిక్యమ్మ ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభం చేసిన చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు ఈ కార్యక్రమం లో ఇందిరమ్మ లబ్ధిదారులు పంచాయతీ సెక్రెటరీ మరియు కోల నాగేశ్వరరావు.. తదితరులు పాల్గొన్నారు

# రిపోర్టర్ సురేష్ కు నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పగడాల లచ్చిరెడ్డి..




**తల్లాడ ఫిబ్రవరి 2 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన రిపోర్టర్ అద్దంకి సురేష్ సోమవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పగడాల లచ్చిరెడ్డి ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులు అర్పించిన వారిలో ఉపాధ్యాయులు మేడి నాగేశ్వరరావు, జర్నలిస్టులు గొడ్ల బాబురావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, నారపోగు ప్రసాద్, కాంపాటి రవి, ఇస్నపల్లి వెంకటేశ్వర్లు, నాగరాజు, గొల్లమందల దేవా, తదితరులు ఉన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :** మత్కేపల్లి గ్రామ సర్పంచ్ కంచం ద్రౌపతి గారు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ నూతన సంవత్సర క్యాలెండర్ మత్కేపల్లి గ్రామంలో ఆవిష్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మత్కేపల్లి గ్రామ ఉప సర్పంచ్ పగడాల పుల్లమ్మ మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున , నర్సింశెట్టి శ్రీనివాసరావు సొసైటీ డైరెక్టర్ వలమల రామారావు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బోలకొండ రామారావు గారు, వార్డు సభ్యులు వలమల నాగేశ్వరరావు, వలమల వెంకట్రామయ్య, పగడాల రాంబాయి, సాంపోంగు విజయ్ కుమార్ గార్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకెళ్ళ పాపారావు, నర్సింశెట్టి కోటేశ్వరరావు,తిరుపతి పుల్లయ్య, తిరుపతి రమేష్ బాబు, గోపిదేశి వెంకట వీరయ్య, భీమాల వెంకటేష్, బొల్లికొండ వెంకటనారాయణ, కొల్లి లక్ష్మీనారాయణ, కొల్లి కొండలరావు, పిల్లి తిరపయ్య, కొప్పుల



సామెలు, వేల్పుల అనిల్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## శాలివాహన నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక...

- శాలివాహన సంఘం అధ్యక్షుడు సూర్యవంశం శివ...
- యూత్ అధ్యక్షుడు సూర్యవంశం కర్ణ



**పెబ్బేరు ఫిబ్రవరి02 (సి కే న్యూస్)** తెలంగాణ రాష్ట్ర శాలివాహన కుమ్మర సంఘం అధ్యక్షులు నడికుడి జయంతి రావు పిలుపుమేరకు వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం సూగురు గ్రామంలో శాలివాహన కుమ్మర సంఘం పెబ్బేరు గౌరవ సలహాదారుడు సూర్యవంశం పరుశరాముడు, సూర్యవంశం నాగన్న,మండల అధ్యక్షుడు హర్షవర్ధన్ ఆధ్వర్యంలో సోమవారం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా సూర్యవంశం శేఖర్, ఆంజనేయులు, అధ్యక్షులుగా సూర్యవంశం శివ,ఉపాధ్యక్షులు సూర్యవంశం. వెంకటస్వామి,రఘువర్ధన్, ప్రధాన కార్యదర్శి సూర్యవంశం ఎల్లస్వామి, కోశాధికారి సూర్యవంశం చంద్రమోహన్,యూత్ అధ్యక్షులు సూర్యవంశం కర్ణ, ఉపాధ్యక్షులు సూర్యవంశం దశరథ,ప్రధాన కార్యదర్శిగా సూర్యవంశం పరంధాములు, కోశాధికారిగా సూర్యవంశం ఉదయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షులు శివ మాట్లాడుతూ... శాలివాహన కుమ్మర వృత్తులను ప్రభుత్వం గుర్తిస్తలేదు.కాబట్టి మన కుల బంధువులందరూ ఐక్యతగా ఉండి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మన వృత్తికి సంబంధించిన సామాగ్రి బీసీ కార్పొరేషన్ లోన్లు ప్రతి ఒక్కరికి అందేలా పోరాడుతామని అన్నారు.కార్యక్రమంలో
రాముడు,వెంకటేశ్వర్లు,జనార్ధన్,తిక్కన్న,భరతుడు,వెంకటయ్య,శేఖర్,ఆంజనేయులు,భాస్కర్, వెంకటేష్,మహేష్,రమేష్,రాజు,రాముడు తదితరులు పాల్గొన్నారు

## మంద రాజకుమార్ కుటుంబానికి ఆర్థిక సాయం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తోటి వర్కర్ కుటుంబానికి ఆర్థిక చేయూత... చింతకాని మండలం నాగులవంచ గ్రామ పంచాయతీ నందు గత కొన్ని సంవత్సరాలుగా ఎం పి యు డబ్ల్యూ గా పని చేస్తూ ఇటీవల అనివార్య కారణాల రీత్యా మరణించిన మంద రాజకుమార్ కుటుంబ సభ్యులకు మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది ద్వారా వసూలైన రూ.25,000 లను గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు చీ శేఖర్,నాగులవంచ గ్రామ ఉప సర్పంచ్ అంబటి శరత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి బుద్దె చిరంజీవి,గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అమర్లపూడి అప్పారావు చేతుల మీదుగా అందజేయడం జరిగింది... ఈ సందర్భంగా ఉప సర్పంచ్ అంబటి శరత్ కుమార్ మాట్లాడుతూ..తోటి వర్కర్ కుటుంబానికి సహాయం అందజేయడం గొప్ప విషయం అని,అందులోనూ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు స్పందించి తమ వంతు ఆర్థిక సహకారాన్ని అందజేయడం ప్రశంసనీయం అని పేర్కొన్నారు... ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులను,మండలంలోని పంచాయతీ వర్కర్స్ ను అభినందించారు... నాగులవంచ గ్రామ పంచాయతీ తరపున సిబ్బందికి ఎటువంటి సందర్భంలోనైనా తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.. గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు చీ శేఖర్ మాట్లాడుతూ...ఇట్టి సహాయ కార్యక్రమంలో మమ్ములను భాగస్వామ్యులుగా చేసినందుకు మాకెంతో సంతోషకరంగా ఉన్నదని, అందుకు గాను మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ కు ధన్యవాదములు తెలుపుతున్నామని,మనమంతా ఒక్కటేనని,మీరు లేక మేము లేమని,మీ కష్టమే మా కష్టమని, భవిష్యత్తులో మీకు ఎలాంటి అవసరం వచ్చినా మేముంటామని హామీనివ్వడం జరిగింది... ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు మోచర్ల సూర్య ప్రకాష్,భహటమ్ ఫణిరాజు, కొప్పుల నాగేశ్వరరావు,మండల సహాయ కార్యదర్శి కందిమళ్ళ బుచ్చిబాబు,ఎలక్ట్రీషియన్ =.జఅం రాజు,నాని. బాషా సాహెబ్, పడిశాల.గోపి, మండల కమిటీ మాజీ కార్యదర్శి దేశబోయిన కొండలు,రామారావు,విజయ్, వార్డ్ మెంబర్ గురిజాల జయకుమార్,గంధం కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## భక్తురాలు పోగొట్టుకున్న పర్సును అప్పగించిన పోలీసులు






- 20 నిమిషాల్లో పర్సును కనుగొన్న పోలీసు బృందం
- హర్షం వ్యక్తం చేసిన భక్తురాలు..

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 02,** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనార్థం తూర్పు గోదావరి జిల్లా కడియం మండలం కు చెందిన గోనం పూర్ణ సాయి శ్రీలక్ష్మి అనే భక్తురాలు ముందుగా పవిత్ర గోదావరి నది స్నాన ఆచరించడానికి పయనమై నదీ తీరాన బంగారం, ఫోను, నగదు కలిగిన పర్సును పెట్టి స్నానానికి వెళ్ళింది. తిరిగి వచ్చేసరికి పర్సు మాయం అవ్వడంతో పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు ఇచ్చింది. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు 20 నిమిషాలలో పర్సును కనుగొన్నారు. పర్సులో రెండున్నర కాసుల బంగారం, నగదు వ్యక్తిగత ఆధారిత కార్డులు, మోటరోలా సి 13 మొబైల్ ఫోన్ వంటివి ఉన్నాయి. ఈ పర్సును పట్టణ ఎస్సైలు స్వప్న, సతీష్ లో తమ చేతులు మీదుగా భక్తురాలు పూర్ణ సాయి శ్రీ లక్ష్మీ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె హర్షం వ్యక్తం చేశారు.

పాన్ షాప్ లపై పోలీసుల ఆకస్మిక తనిఖీలు

భద్రాచలం పట్టణంలోని పలు పాన్ షాపులను భద్రాచలం పట్టణ ఎస్ఐలు స్వప్న, శ్యాం ప్రసాద్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాన్ షాపులలో అక్రమ మద్యం, గంజాయి చాక్లెట్స్, నిషేధిత గుట్కాలు వంటివి విక్రయిస్తున్నారనే అనుమానంతో ఈ తనిఖీలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అటువంటివి ఎవరైనా విక్రయిస్తే కటకటాల పాలు కావాల్సిందేనని అన్నారు. ప్రజలు కూడా సామాజిక బాధ్యతతో ఏమైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

# ప్రజా దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు వెంటనే చేపట్టాలి..

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఫిబ్రవరి – 3**

ప్రజల దరఖాస్తులను అధికారులు ప్రాధాన్యత నిచ్చి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా చింతకాని మండలం లచ్చగూడెం గ్రామం నుండి డి. సుజాత ఉపాధి కొరకు స్వీపర్ పోస్ట్ ఇప్పించగలందులకు దరఖాస్తు చేయగా, జిల్లా ఉపాధికల్పన అధికారిని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.

సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామం నుండి గ్రామస్థులు, గ్రామంలోని ప్రభుత్వ భూమి ఆక్రమణ కాకుండా చర్యలకు దరఖాస్తు సమర్పించగా, సత్తుపల్లి తహసీల్దార్ నకు విచారణ చేసి, చర్యలు చేపట్టాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు.

స్థానిక పంపింగ్ వెల్ రోడ్ నుండి పిడకల రాంబాయి, తనకు ఇల్లు లేదని, డబల్ బెడ్ రూం ఇల్లు కేటాయించుటకు దరఖాస్తు సమర్పించగా, హౌజింగ్ పిడి ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.

వైరా పట్టణం నుండి ఎస్కె. గాలిబి, తనకు స్థలం ఉందని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కు దరఖాస్తు సమర్పించగా, హౌజింగ్ పిడి ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.

తిరుమలాయపాలెం మండలం సుబ్లేడ్ గ్రామం నుండి పి. వెంకటమ్మ, తన భర్త ఎల్లయ్య జూన్, 2023 లో మరణించారని, తనకు ప్రభుత్వం నుండి వితంతు పెన్షన్ మంజూరుకు దరఖాస్తు సమర్పించగా, డిఆర్డీవో కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం వివిధ శాఖల్లో పనిచేసి 31 జనవరి న పదవీ విరమణ చెందిన 7 గురు అధికారులు, సిబ్బందిని కలెక్టర్ సన్మానించి, వారి సేవలను కొనియాడారు.



ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్షరం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన....

### మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి



**ఫిబ్రవరి 2 (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్)** సమాజహితం పనిచేస్తూ పత్రికా రంగంలో దినదిన అభివృద్ధి చెందుతున్న అక్షరం న్యూస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి
సోమవారం ఖమ్మం లో ప్రారంభించారు. అక్షరం న్యూస్ జిల్లా స్టాపర్ దేవబత్తిని సీతారాములు ఆధ్వర్యంలో రూపొందించిన ఈ క్యాలెండర్ ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి నాలుగో స్తంభంగా ఉన్న మీడియా అన్ని రంగాల్లో రాణించడం అభినందనీయం అన్నారు. సుదీర్ఘ కాలం పాటు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలుస్తున్న అక్షరం న్యూస్ దినపత్రిక భవిష్యత్తులో అంచెలంచెలుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయనకు సీతారాములు జర్నలిస్టులు శాలువా కప్పి సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ గోవింద చారి, పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12న జరిగేసార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ




**తల్లాడ ఫిబ్రవరి 2 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని.
ఫిబ్రవరి 12 న జాతీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా జరిగే దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఈరోజు తల్లాడ మండల కేంద్రంలో సమ్మె గోడపోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్నిఉద్దేశించి ట్రేడ్ యూనియన్ సెంట్రల్ ఆఫ్ ఇండియా ( టి యు సి ఐ) ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియాపాల్గొని మాట్లాడుతూ....
కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా విభజించింది. ఈ నాలుగు లేబర్ కోడలు ఏప్రిల్ ఒకటి నుండి అమలు కాబోతున్నాయి. నాలుగు లేబర్ కోడలు వల్ల కార్మికులకు నష్టదాయకంగా ఉన్నాయని, వెంటనే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని
రైతులకు వ్యతిరేకంగా ఉన్న రైతుచట్టాలను రద్దు చేయాలని రైతుకు మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెకు సంఘటిత, అసంఘటిత కార్మికులు రైతు కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు
ఈ కార్యక్రమంలో టియుసిఐ తల్లాడ బ్రాంచ్ కమిటీ నాయకులు సిహెచ్ రామకృష్ణ సిహెచ్ రాఘవ వెంకటేశ్వర్లు చిన్న సైదులు పెద్ద సైదులు ఉమా మహేష్ నాగయ్య వెంకటేశ్వర్లు ఉపేందర్ రావ్ రామకృష్ణ రాకేష్ పిచ్చయ్య రాములుతదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ చేత క్రొత్త నర్సరీ ప్రారంభం



**తల్లాడ ఫిబ్రవరి 02, సీకే న్యూస్ ప్రతినిధి విజయ్...** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ చేతుల మీదుగా నూతన నర్సరీని సోమవారం ఉదయం భూమిపూజ చేసి ప్రారంభించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సీజన్ లో గ్రామానికి ఉపయోగపడే మొక్కలను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సెక్రటరీ వెంకటేశ్వరావుకు ఆయన సూచించారు. నర్సరీలో పెంచే మొక్కలకు నీటి సౌకర్యం అనువుగా ఉండే విధంగా చూడాలని,మొక్క రక్షణకు కాంపౌండ్ ను పటిష్ట పరచాలని,ప్రతినిత్యం మొక్కపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని మొక్కపోషణకు ప్లాంట్ మేనేజ్మెంట్ విధానాన్ని అవలంబించాలని,సస్యరక్ష చర్యలను విధిగా పాటించాలని ఆయన పంచాయతీ సిబ్బందికి సూచించారు.
ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కె. వెంకటేశ్వర్లు,ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ హుస్సేన్, పంచాయతీ గుమస్తా రమేష్,పంచాయతీ సిబ్బంది,నర్సరీ మేనేజ్మెంట్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రాజెక్టుల భూసేకరణ పనులు పూర్తి చేయాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జ్, ఎన్నెస్పీ భూముల ఫెన్సింగ్, సింథటిక్ ట్రాక్, వెలుగుమట్ల, రోప్ వే, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూం ఇండ్లు, అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఫిబ్రవరి-03:**అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులు ప్రణాళికాబద్ధ కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో ప్రాజెక్టుల భూసేకరణ, రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జ్, ఎన్నెస్పీ భూముల ఫెన్సింగ్, సింథటిక్ ట్రాక్, వెలుగుమట్ల, రోప్ వే, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూం ఇండ్లు తదితర అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మిగులు భూసేకరణ వెంటనే పూర్తీచేయాలన్నారు. యాతలకుంట కు సంబంధించి మిగులు భూసేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. భూసేకరణకు సంబంధించి చెల్లింపుల కై చర్యలు వేగం చేయాలన్నారు. డిజిపిఎస్ సర్వే పూర్తి చేయాలన్నారు. గ్రామసభలకు ఇరిగేషన్ ఈ ఈ లు హాజరవ్వాలన్నారు. అత్యంత ప్రాధాన్యతగల ప్రాజెక్ట్ అని కలెక్టర్ అన్నారు. మున్నేరు, పాలేరు ప్రాజెక్ట్ కు సంబంధించి సర్వే జరుగుతుందన్నారు.

రిటైనింగ్ వాల్ కు సంబంధించి భూ సేకరణ పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. 17 కి.మీ. ల వాల్ నిర్మాణానికి గాను 9 కి.మీ. మేర నిర్మాణం పూర్తయిందన్నారు. మిగులు భూ సేకరణలో 60 శాతం భూ యజమానులు పనులకు అంగీకారం తెలిపారని, ఆ ప్రదేశాల్లోనూ పనులు చేపట్టి పూర్తిచేయాలన్నారు. లక్ష క్యూబిక్ మీటర్ల మెటీరియల్ 5 కి.మీ. మేర వాల్ నిర్మాణానికి సిద్ధం చేశామన్నారు. ప్రొటెక్షన్ వాల్ ప్రక్కన 30 ఫీట్ల రోడ్ వస్తుందని, నగర పరిధిలో వ్యూ పాయింట్ కు ఆలోచన చేయాలన్నారు.

కేబుల్ బ్రిడ్జ్ కు సంబంధించి 75 శాతం పనులు పూర్తయినట్లు కలెక్టర్ తెలిపారు. జూన్ కల్లా పూర్తి నిర్మాణం జరిగేలా కార్యాచరణ చేయాలన్నారు. షాపులు కోల్పోయిన వారికి వెండర్స్ జోన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఎన్నెస్పీ భూముల ఫెన్సింగ్ పాలేరు రిజర్వాయర్ నుండి వివి పాలెం వరకు 50 కి.మీ. మేర చేయాల్సివుండగా, ఇప్పటికీ 8 కి.మీ. మేర పూర్తయినట్లు కలెక్టర్ అన్నారు. ఇందులో 367 ఎకరాలు ఎన్నెస్పీ, 71 ఎకరాలు ప్రభుత్వ అసైన్డ్ భూములున్నాయన్నారు. ఆక్రమణలకు గురయి చెరువులను గుర్తించి, తగుచర్యలు తీసుకోవాలన్నారు.

ఫ్రూట్ మార్కెట్ ఫెన్సింగ్ చేయాలని, కేటాయించిన భూమిని సంరక్షించాలని అన్నారు. ఫ్రూట్ మార్కెట్ కు 2.35 ఎకరాల స్థలం కేటాయించినట్లు, నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించాలని తెలిపారు.

8 కోట్ల వ్యయంతో సింథటిక్ ట్రాక్ నిర్మాణం చేపట్టినట్లు కలెక్టర్ అన్నారు. మార్కింగ్ తో సహా అన్ని పనులు పూర్తిచేసి ఫిబ్రవరి 25 లోగా అందుబాటులోకి తేవాలన్నారు. ఫినిషింగ్ అద్భుతంగా ఉండాలని, నిర్వహణ పకడ్బందీగా చేయాలని అన్నారు. నీరు ఎక్కడ నిల్వకుండా, పడిన వర్షం నీరు పడ్డట్లే వెళ్లే విధంగా లెవల్స్ సరిగా వుండాలనారు.

క్రికెట్ స్టేడియం 20 ఎకరాల్లో నిర్మిస్తున్నట్లు, ఫిబ్రవరి 10 కల్లా మంచి ఆర్కిటెక్చర్ తో డిజైన్ చేయించాలన్నారు. మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం కి ప్లాన్ చేయాలన్నారు.

రూ. 249 కోట్లతో నగరంలో యూజీడి పనులు జరుగుతున్నట్టు కలెక్టర్ అన్నారు. 6.8 కి.మీ. మేర పైప్ లైన్ పనులు పూర్తయ్యాయన్నారు. చేపట్టిన 2 ఎస్టీపి లలో పుట్టకోట ఎస్టీపీ పనులు పురోగతిలో వుండగా, దంసలాపురం ఎస్టీపీ భూసేకరణ తుది దశలో ఉందన్నారు.

వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో ప్రతిపాదిత పనుల్లో జూ మార్చికల్లా, ఎన్ఐసి భవనాలు జూన్ కల్లా పూర్తవుతాయని, మిగులు పనులన్నీ తుదిదశలో ఉన్నాయని అన్నారు.

రోప్ వే పనుల్లో లోయర్ స్టేషన్ పనులు పురోగతిలో ఉన్నాయని కలెక్టర్ అన్నారు. 2 నెలల్లో లోయర్ స్టేషన్ పనులు పూర్తవుతాయని, అప్పర్ స్టేషన్ పనులు మార్చి నెలలో మొదలవుతాయని తెలిపారు. డిసెంబర్, 2026 లోగా ప్రాజెక్ట్ పనులన్నీ పూర్తవుతాయని అన్నారు. రోప్ వే కు సంబంధించి నెలవారీ కార్యాచరణ ప్రణాళిక సమర్పించామని అధికారులను ఆదేశించారు.

చింతగుర్తి సర్వే నెం. 266 లో 505 ఎకరాలకు గాను 430 ఎకరాలకు ఎంజాయ్మెంట్ సర్వే పూర్తయినట్లు తెలిపారు. మిగులు సర్వే ను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ప్రతి మండలంలో 3 పెద్ద సర్వే నెంబర్లను ఎంపిక చేసి, సర్వే ప్రక్రియ పూర్తి చేసి, సరిహద్దులు ఫిక్స్ చేయాలన్నారు.

ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణ పనులు 75 శాతం పూర్తయినట్లు కలెక్టర్ అన్నారు. స్లాబ్, బ్రిక్ పనులు సమాంతరంగా జరుగుతున్నట్టు ఆయన తెలిపారు. వచ్చే మే మాసాంతానికి నిర్మాణం పనులన్నీ పూర్తిచేయాలన్నారు. అంతర్గత రహదారులు, హాస్టళ్లకు ప్రహరీల నిర్మాణానికి, మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాకు ప్రతిపాదనలు సమర్పించలన్నారు.

ఖమ్మం నియోజకవర్గ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం ఏప్రిల్, 2027 కల్లా పూర్తయ్యేలా కార్యాచరణ చెయ్యాలన్నారు. పనుల పురోగతికి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలన్నారు. స్వామి నారాయణ్ స్కూల్ కు సంబంధించి ప్రహరీ పనులు పూర్తయి,,నిర్మాణ పనులు ప్రారంభం అయినట్లు తెలిపారు. ప్రభుత్వం నుండి కావాల్సిన సహాయ సహకారాలను అందించాలని కలెక్టర్ అన్నారు.

మోడల్ మిర్చి మార్కెట్ కు సంబంధించి 7 షెడ్లలో 5 షెడ్ల నిర్మాణం పూర్తయినట్లు కలెక్టర్ అన్నారు. ఎల్ఇడి బోర్డ్స్, వేయింగ్ బ్రిడ్జ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. సాఫ్ట్ వేర్ రూపకల్పన పనులన్నీ జూన్ కల్లా పూర్తి చేయాలన్నారు.

ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి, మంజూరై ఇంకా ప్రారంభించని ఇండ్లకు లబ్ధిదారుని సంప్రదించి వెంటనే ప్రారంభించేలా చూడాలని, చేయని వారి ఇండ్లు రద్దు చేసి, ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో మంజూరైన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో పూర్తయి, లబ్ధిదారులకు అందించని వాటిపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. పురోగతిలో ఉన్న నిర్మాణాల విషయమై ఇంకనూ కావాల్సిన నిధుల గురించి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు.

ప్రభుత్వ వైద్య కళాశాల నుండి జిల్లా ప్రధాన ఆసుపత్రికి మంజూరైన ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలన్నారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్, తిరుమలాయపాలెం, కూసుమంచి ల లో 100 పడకల ఏరియా ఆసుపత్రులు, ముదిగొండ, ఎర్రుపాలెం లలో 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మధిర ఏరియా ఆసుపత్రిలో అదనపు పనులు, చింతకాని, సత్తుపల్లి లలో నర్సింగ్ కళాశాల నిర్మాణం, వైరాలో 100 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణం పనులు వేగవంతం చేసి, అందుబాటులోకి తేవాలన్నారు.

ఖమ్మం నగరపాలక సంస్థలో విద్యుత్ వినియోగం తగ్గేలా నూతన మోటార్ లకు ప్రతిపాదనలు చేయాలన్నారు. నగర పరిధిలో ఏర్పాటుచేసిన డ్రిప్ లన్నీ పనిచేసే విధంగా చూడాలన్నారు. ఎనర్జీ ఆడిట్ చేపట్టాలన్నారు. వచ్చే వేసవిలో త్రాగునీటి ఎద్దడి రాకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలన్నారు.

అధికారులు పనుల పురోగతిపై పర్యవేక్షణ చేస్తూ, నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్ ఈ లు వెంకటేశ్వర్లు, యాకుబ్, వెంకట్ రెడ్డి, రంజిత్, ఎస్డిసి రాజేశ్వరి, డిఈవో చైతన్య జైని, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎఫ్డీవో మంజుల, తహశీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "పదేళ్లు పత్తాలేరు.. ఇప్పుడొచ్చి దండాలు పెడుతున్నారా?"





- పేదోళ్లకు రేషన్ కార్డు ఇవ్వనోళ్లు.. ఓట్లడిగేందుకు ఏ ముఖం పెట్టుకొస్తున్నారు?
- మిమ్మల్ని ముంచింది 'కారు' సర్కారు.. గట్టెక్కించేది 'హస్తం' ప్రభుత్వమే!
- ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచార హోరులో గులాబీ నేతలపై మంత్రి పొంగులేటి నిప్పులు!

**సికె న్యూస్ ప్రతినిధి ఏదులాపురం మున్సిపాలిటీ :** "పదేళ్ల పాటు ప్రజలను గాలికొదిలేసి.. ఇవాళ ఎన్నికలు రాగానే దండాలు పెట్టుకుంటూ వస్తున్న నాయకులను నమ్ముదామా? పేదోడికి ఓ రేషన్ కార్డు ఇవ్వడానికి మనసు రాని వాళ్లకు మళ్లీ ఓట్లు వేయాలా?" అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గులాబీ నేతలపై విరుచుకుపడ్డారు. సోమవారం ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 2, 22, 23, 24, 26, 27వ వార్డుల్లో నిర్వహించిన రోడ్ షోల్లో ఆయన ప్రసంగం ఆద్యంతం వాడివేడిగా సాగింది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ సంక్షేమం అర్హుల దరిచేరకుండా వారిని నమ్మించి మోసం చేసిన ఘనత ముమ్మాటికీ వారిదేనని ఎద్దేవా చేశారు. ఇప్పుడు తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

గాలి మోటార్ల నాయకులకు.. గల్లీ కష్టాలేం తెలుసు?

గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తనదైన శైలిలో సెటైర్లు వేశారు. "నాడు ఫామ్ హౌస్‌లకే పరిమితమై, గాలి మోటార్లలో తిరిగిన నాయకులకు.. ఈ గల్లీల్లో డ్రైనేజీలు పొంగుతుంటే, ఇళ్లు మునుగుతుంటే ఏనాడైనా కనిపించాయా?" అని నిలదీశారు. రాజీవ్ గృహకల్ప వాసులు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని వారు, ఇవాళ ఎన్నికల కోసం కొత్త నాటకాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు ఇచ్చి ఆకలి తీర్చామని, అది కాంగ్రెస్ మార్కు పాలన అని చెప్పారు.

ముంపు కష్టాలకు 'రిటైనింగ్' చెక్!

"మాట ఇస్తే మడమ తిప్పే అలవాటు తనకు లేదన్నారు... జూన్ కల్లా కరకట్ట పూర్తి చేసి మీ ముంపు కష్టాలు తీర్చి తీరుతా" అని మంత్రి మరోమారు హామీ ఇచ్చారు. రూ. 690 కోట్లతో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ ఏదులాపురానికి రక్షణ కవచంలా మారుతుందని, రాజీవ్ గృహకల్ప ఇళ్లకు కొత్త హంగులు అద్దడంతో పాటు ప్రతి ఇంటికీ నల్లా నీరు ఇచ్చే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో కలిపి సుమారు రూ.308 కోట్లతో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని, ఏదులాపురాన్ని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. అభివృద్ధి కావాలంటే హస్తం గుర్తుకే ఓటేయాలని, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పొంగులేటి పిలుపునిచ్చారు.

# రబీ సీజన్ ధాన్య సేకరణకు ఏర్పాట్లు చేయాలి..

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- యూరియా పంపిణీ పకడ్బందీగా చేయాలి
- జిల్లా అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఫిబ్రవరి - 03:**రబీ సీజన్ ధాన్య సేకరణకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో రబీ ధాన్య సేకరణ, యూరియా పంపిణీ, మునిసిపల్ ఎన్నికలు, జిల్లా అధికారుల హాజరు లపై అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, రబీ సీజన్ దిగుబడి అంచనాలకు తగ్గట్టు కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టికి పెట్టుకొని, సమస్యలను అధిగమించాలన్నారు. గత ధాన్య సేకరణలో ఎదురైన సమస్యలు, సమస్యలు అధిగమించడానికి పరిష్కార చర్యలతో సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. మిల్లర్లకు కొనుగోలుపై ముందే అవగాహన కల్పించాలని, సమస్యలుంటే ముందుగానే పరిష్కరించాలని అన్నారు. ధాన్య కొనుగోలు కేంద్రాలకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అన్నారు.

యూరియా పంపిణీ వంద శాతం యాప్ ద్వారా జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. అధికారులు యూరియా పంపిణీ పై నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. యూరియా నిల్వల గురించి అడిగి తెలుసుకున్నారు. యూరియా కొరత ఉంటే ముందస్తుగానే తెలపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

మునిసిపల్ ఎన్నికలను పురస్కరించుకుని ఎన్నికల అధికారులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ స్టాఫ్ శిక్షణ కు ఏర్పాట్లు చేయాలన్నారు. సిబ్బంది ఎన్నికల విధుల మినహాయింపుకు అధికారులు సిఫారసు చేస్తే, ప్రత్యామ్నాయ సిబ్బందిని, ఆయా అధికారులే సూచించాలన్నారు.


కేబుల్ బ్రిడ్జి నిర్మాణంతో షాపులు కోల్పోయిన వారితో మాట్లాడి, స్థలం గుర్తించి, ఒక స్ట్రీట్ వెండర్ జోన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. దానవాయిగూడెం బాలికల సాంఘీక సంక్షేమ హాస్టల్ వరదల్లో దెబ్బతినగా, వసతుల కల్పన కు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, ప్రతిపాదిత అన్ని పనులు పూర్తి అయ్యేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఎంఓఎంబి లో మిగులు పాఠశాలల పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.

జిల్లా అధికారులు తమ క్షేత్ర పర్యటనలు కొనసాగించాలన్నారు. పాఠశాల, హాస్టళ్ల సందర్శన, భోజన నాణ్యత పరిశీలన, పురోగతి లో ఉన్న ప్రభుత్వ ప్రాధాన్యత పనుల పర్యవేక్షణ, ధాన్య కొనుగోలు పర్యవేక్షణ లు చేయాలన్నారు. అధికారుల క్షేత్ర సందర్శనల సమీక్ష చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. సిబ్బంది హాజరు మెరుగవ్వాలన్నారు. అధికారులు సిబ్బంది హాజరుపై సమీక్షించాలన్నారు. అనుమతి లేని గైర్హాజరుపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

అనంతరం కేంద్ర ప్రభుత్వం నుండి సరఫరా అయిన హ్యాండ్ హెల్డ్ ఎక్స్ రే పరికరాన్ని కలెక్టర్ ప్రారంభించి, వైద్య ఆరోగ్య శాఖకు అప్పగించారు.

ఈ సమీక్ష లో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, అదనపు వైద్య ఆరోగ్య అధికారి డా. చందునాయక్, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, జిల్లా టిబి నియంత్రణ అధికారి డా. సుబ్బారావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎంపికకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి...



**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

**జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఫిబ్రవరి - 03:**మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని, జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికలో ఎక్స్ ఆఫీషియో సభ్యులు ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, ఎక్కడా చిన్నపాటి లోపాలకు కూడా అవకాశం ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు.

మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పూర్తిగా అమలులో ఉండాలని, నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా కౌన్సిలర్లకు, ఎక్స్ ఆఫీషియో సభ్యులకు ముందుగానే సమాచారం అందించాలని, పోలింగ్, లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశను సక్రమంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పాల్గొన్నారు.

# ఎంత ఎదిగినా ఒదిగి ఉండే ఆ ముగ్గురు



అమితాబ్ బచ్చన్, రజనీకాంత్, చిరంజీవి వంటి దిగ్గజాలు కేవలం వెండితెరపైనే కాదు.. నిజ జీవితంలో కూడా తమ సింప్లిసిటీతో కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. సూపర్ స్టార్ రజనీకాంత్ సింప్లిసిటీ వెనుక రహస్యం పరిశీలిస్తే.., రజనీకాంత్ హిమాలయాల యాత్రలు, మహావతార్ బాబాజీ బోధనలు వినేందుకు ఇష్టపడతారు. ఆయనకు షూటింగ్ లేకపోతే కేవలం సాధారణ పంచె, లుంగీలోనే కనిపిస్తారు. బిగ్ బి అమితాబ్ బచ్చన్ తన తండ్రి హరివంశ్ రాయ్ బచ్చన్ నుంచి సాహిత్యం, క్రమశిక్షణ అవవరుచుకున్నారు. ఈ వయసులో కూడా ఆయన సెట్స్‌లో అందరికంటే ముందు ఉండి అందరినీ గౌరవిస్తారు. అంతేకాదు యువకుల కంటే ఎక్కువ ఉత్సాహంగా ఈ వయసులోను నటిస్తున్నారు.మెగాస్టార్ చిరంజీవి మొదటి నుంచి హనుమంతుడి భక్తుడు. సామాన్య కుటుంబం నుండి గ్లామర్ ప్రపంచంలోకి వచ్చి మెగాస్టార్‌గా ఎదిగేందుకు ఎంతో శ్రమించారు. ఒదిగి ఉండే స్వభావం ఆయన ప్రత్యేకత. పై ముగ్గురూ కొత్త వారితో కూడా ఎంతో ఆప్యాయంగా మాట్లాడే నైజం ఉన్నవారు. లగ్జరీ కంటే సాధారణ ఆధ్యాత్మిక జీవితం గడిపేందుకు ఎప్పుడూ ఆసక్తిగా ఉంటారు.

**అహంకారం వీడితేనే అసలైన సుఖం**

నిజానికి ఏ మనిషి అయినా అహంకారం వీడితేనే సుఖం. ఎంత సింపుల్‌గా జీవిస్తే అంత మేలు! అనేది అక్షర సత్యం. ఈ స్టార్లందరూ తమలోని -అహాన్ని- పక్కన పెట్టారు కాబట్టే వేల కోట్ల ఆస్తి ఉన్నా సామాన్యుడిలా జీవించేందుకు వెనకాడరు. ఆధ్యాత్మికత అంటే కేవలం పూజలు చేయడం మాత్రమే కాదు.. ఎదుటి మనిషిని గౌరవించడం తన మూలాలను మర్చిపోకపోవడం అని వీరు నిరూపిస్తున్నారు.

సూపర్ స్టార్ రజనీకాంత్ సింప్లిసిటీ గురించి ఇటీవల ఒక ఇంటర్వ్యూలో అరవింద్ స్వామి చెప్పిన ఈ సంఘటన ఎంతో ఆశ్చర్యం కలిగించింది. తళపతి (1991) షూటింగ్ సమయంలో సెట్లో ఒక బెడ్ పై అరవింద్ స్వామి ఆదమరిచి నిద్ర పోయారు. అయితే అది రజనీకి కేటాయించిన బెడ్ అనే విషయం అతడికి తెలియదట. అయితే ఆ సమయంలో అక్కడికి వచ్చిన రజనీకాంత్ ఆ దృశ్యం చూసారు. అయితే అతడిని నిద్రలేపి డిస్ట్రబ్ చేయలేదు. ఎవరో కొత్త కుర్రాడు.. పాపం అలసిపోయి నిదురపోతు న్నాడు.. అని తను చాప తీసుకుని నేలపైనే నిదురించారట. అయితే కాసేపటికి నిదుర లేచి చూశాక అరవింద స్వామి షాక్ అయ్యారట. ఈ విషయాన్ని ఇప్పుడు అతడు గుర్తుచేసు కున్నారు.



## మాళవిక మోహనన్ జాయ్ఫుల్ గ్లో: గుడ్ హెయిర్ డే వైబ్స్



## సిట్రస్ & రోజెస్ రిట్రీట్: మిషా నారంగ్ ట్రాంక్విల్ మూమెంట్



# విజయ్ తల్లిగా సీనియర్ బ్యూటీ.. ఏదో పెద్ద ప్లాన్ లా ఉందే!

టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. యాక్షన్, మాస్, ఎమోషనల్ కథలను ఎంచుకుంటూ కెరీర్ లో కొత్త స్టేజ్ లోకి అడుగుపెడుతున్న ఆయన.. ప్రస్తుతం దర్శకుడు రవి కిరణ్ కోలా దర్శకత్వంలో రౌడీ జనార్దన సినిమా చేస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే ఆ మాస్ ఎంటర్టైనర్ పై ఇప్పటికే ఆడియన్స్, అభిమానుల్లో మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా ఆ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికర అప్డేట్ ఫిల్మ్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. చిత్రంలో సీనియర్ హీరోయిన్ శోభన కీలక పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ఫ్లాష్ బ్యాక్ సన్నివేశాల్లో విజయ్ దేవరకొండకు తల్లి పాత్రలో ఆమె నటించబోతున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఒకప్పుడు తన అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకులను అలరించిన శోభన మళ్లీ సిల్వర్ స్క్రీన్ పై కనిపించబోతున్నారన్న వార్త అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. అయితే ఆ వార్తపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన మాత్రం ఇంకా వెలువడలేదు. దీంతో ఇందులో ఎంతవరకు నిజం ఉందన్నది వేచి చూడాల్సిందే. దాదాపు 18 ఏళ్ల తర్వాత శోభన కల్కి 2898 ఏడీ సినిమాతో తెలుగులో రీఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ సినిమా తర్వాత మరోసారి రౌడీ జనార్ధనలో ముఖ్యమైన పాత్రలో నటించే అవకాశం ఉంది. దీంతో ఏదో పెద్ద ప్లాన్ లా ఉందని నెటిజన్లు చెబుతున్నారు. ఇప్పుడు రౌడీ జనార్ధనలో నటిస్తారనే ప్రచారం.. ప్రాజెక్ట్ పై మరింత హైప్ తీసుకొచ్చింది. ఇక చిత్రాన్ని స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్ తో, కంటెంట్ కు ప్రాధాన్యం ఇస్తూ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. దిల్ రాజు బ్యానర్ నుంచి వస్తున్న చిత్రం కావడంతో ప్రేక్షకుల్లో నమ్మకం కూడా ఎక్కువగానే ఉంది. కథ, కథనం పరంగా కొత్తదనంతో పాటు మాస్ ఎలిమెంట్స్ ఉండేలా ప్లాన్ చేస్తున్నారట. మరోవైపు, సినిమాలో సీనియర్ హీరో రాజశేఖర్ కీలక పాత్రలో కనిపించనున్నారు! ఆయన పాత్ర కథకు చాలా ముఖ్యమని, మునుపెన్నడూ చూడని లుక్ లో ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తారని టాక్. ఇప్పటికే రాజశేఖర్ లుక్ టెస్ట్ కూడా పూర్తి అయినట్లు సమాచారం. ఆయన క్యారెక్టర్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని వినికిడి. హీరోయిన్ గా కీర్తి సురేశ్ నటిస్తున్నారు. విజయ్ – కీర్తి కాంబినేషన్ మొదటిసారి కావడంతో ఆ జోడీపై కూడా మంచి ఆసక్తి నెలకొంది. గ్రామీణ నేపథ్యంలో సాగే ప్రేమకథతో పాటు కుటుంబ భావోద్వేగాలు, యాక్షన్ ఎపిసోడ్స్ కలగలిపి సినిమా రూపొందుతుందని సమాచారం. మొత్తంగా చూస్తే రౌడీ జనార్దనపై ఒక్కో అప్డేట్ తో అంచనాలు పెరుగుతున్నాయి. కథలో ట్విస్టులు, సీనియర్ నటీనటుల ఎంట్రీ, భారీ నిర్మాణ విలువలు అన్నీ సినిమాను ప్రత్యేకంగా నిలబెట్టనున్నాయి. మరి మూవీ ఎప్పుడు రిలీజ్ అవుతుందో వేచి చూడాలి.